జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు



తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435



PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 70 | శనివారం 2 ఆగస్టు - 2025 | పేజీలు : 8 | వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.




## కాళేశ్వరంపై పీసీ ఘోష్ నివేదిక.. సీఎం రేవంత్‌రెడ్డికి సమర్పణ

హైదరాబాద్,ఆగస్ట్ 01(సందేశం టైమ్స్) : కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ నివేదికను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి (శుక్రవారం ఆగస్టు 1) అధికారులు సమర్పించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో సీఎం రేవంత్‌రెడ్డికి నివేదికను అధికారులు అందజేశారు. ఈ నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని తయారు చేసేందుకు కమిటీని నియమించింది తెలంగాణ ప్రభుత్వం. నీటిపారుదల శాఖ సెక్రటరీ, న్యాయ శాఖ సెక్రటరీ, జీఏడీ సెక్రటరీ సభ్యులుగా కమిటీని నియమించింది. ఈ నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని ఈనెల 4వ తేదీన రాష్ట్ర కేబినెట్‌కు పీసీ ఘోష్ కమిషన్ సమర్పించనుంది.

## చర్చకు రండి..
## బీఆర్ఎస్ నేతలకు మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్:ఆగస్ట్ 01(సందేశం టైమ్స్) : తెలంగాణలో ఇప్పుడు రేషన్ కార్డుల పండుగ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్కొక్క నియోజకవర్గానికి 3,500 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఉచిత బస్సులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని సంతోషం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనూ 3,500 ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే కొత్తగా 5500 రేషన్ కార్డులు ఇస్తున్నామని నొక్కిచెప్పారు. ఈ విషయంపై బీఆర్ఎస్ నేతలు చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు మంత్రి పొన్నం ప్రభాకర్. రేషన్ కార్డుల్లో అర్హులు ఉంటే లబ్ధిదారులందరికీ అందజేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. రేషన్ కార్డుల్లో 2,30,000 మంది నూతన పేర్లు చేర్చామని చెప్పుకొచ్చారు. రేషన్ కార్డులు రాని పేదలు దరఖాస్తు చేసుకుంటే పార్టీలకు అతీతంగా అందజేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో రోడ్లు, విద్యుత్, ఇతర సమస్యలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. 56941 రేషన్ కార్డులు ఉంటే 2లక్షల మందికి సన్నబియ్యం అందజేస్తున్నామని ప్రకటించారు. అభివృద్ధి పనుల్లో తమ ప్రభుత్వం రాజకీయం చేయదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## బనకచర్ల విషయంలో గత
## కేసీఆర్ ప్రభుత్వం తప్పు చేసింది.. మహేష్ గౌడ్ ఫైర్



వికారాబాద్ జిల్లా, ఆగస్ట్ 01(సందేశం టైమ్స్) : బీఆర్ఎస్ అధినాయకత్వంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. బనకచర్ల విషయంలో గత పాలకులదే ముమ్మాటికీ తప్పని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు చేసి ఆంధ్రా పాలకులకు మేలు చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతల తప్పిదాలను సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆ దిశగా అడుగులు వేస్తోందని ఉద్ఘాటించారు. తాకట్టు పెట్టిన వాటాను వెనక్కు తేవడానికి ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు మహేష్ కుమార్ గౌడ్.(శుక్రవారం) వికారాబాద్ జిల్లా పరిగిలో మహేష్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా పరిగిలో జనహిత పాదయాత్ర ముగింపు అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో 2014 నుంచి మొన్నటి వరకు గత బీఆర్ఎస్ పాలకులు చేసిన తప్పిదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. అప్పటి ఆంధ్రా పాలకులకు కేసీఆర్, హరీష్‌రావు తలొగ్గి కాంప్రమైజ్ అయ్యారని ఫైర్ అయ్యారు మహేష్ కుమార్ గౌడ్.

## బలగం బృందానికి కేటీఆర్ అభినందనలు



హైదరాబాద్, ఆగస్ట్ 01(సందేశం టైమ్స్): బలగం చిత్రంలోని 'ఊరు పల్లెటూరు' పాటకు బెస్ట్ లిరిక్స్ విభాగంలో ప్రముఖ గేయ రచయిత కాసర్ల శ్యామ్‌ను జాతీయ అవార్డు వరించింది. ఈ నేపథ్యంలో కాసర్ల శ్యామ్‌తోపాటు బలగం చిత్ర బృందానికి బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ అభినందనలు తెలిపారు. తెలంగాణలోని పల్లె వాసనకు పట్టం కట్టి ఆ పరిమళాలను విశ్వవ్యాప్తంగా వెదజల్లిన బలగం సినిమాకు నేషనల్ అవార్డ్ దక్కడం నాలుగు కోట్ల రాష్ట్ర ప్రజలకు ఎంతో గర్వకారణమని ఈ సందర్భంగా కేటీఆర్ అభినందించారు. దూరమవుతున్న మానవ సంబంధాలను తట్టి లేపిన గొప్ప సినిమాలోని 'ఊరు – పల్లెటూరు' పాట కుటుంబాలను ఏకం చేయడమే కాదు మూడు తరాలను దగ్గర చేసిందని గుర్తు చేశారు. ఆ క్రమంలో "బలగం"లోని ప్రతి ఒక్క సభ్యునికి ఈ సందర్భంగా కేటీఆర్ తన ఎక్స్ ఖాతా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.

## మెరుపు దాడులు..
## భారీగా నగదు స్వాధీనం: ఏసీబీ





హైదరాబాద్, ఆగస్ట్ 01,ఆగస్ట్ 01(సందేశం టైమ్స్) : ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది లంచం డిమాండ్ చేస్తే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం హైదరాబాద్‌లో సూచించారు. అవినీతిని నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృతంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. అందులో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు, స్టిక్కర్ల ద్వారా అవినీతికి వ్యతిరేకంగా ఫిర్యాదులు చేసేలా ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. అయితే రాష్ట్రంలో అవినీతి అధికారులపై మెరుపు దాడులు చేసినట్లు చెప్పారు. ఆ క్రమంలో 2025 జులై మాసంలో మొత్తం 22 అవినీతి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఆ జాబితాలో ట్రాప్ చేయడం, లెక్కకు మించిన ఆదాయం కలిగి ఉండడం, క్రిమినల్ మిస్ కండక్ట్ తదితర కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. ట్రాప్ కేసుల్లో రూ.5.75 లక్షలు, లెక్కకు మించిన ఆదాయం కేసులో రూ.11.5కోట్ల విలువైన ఆస్తులు వెలుగులోకి వచ్చాయన్నారు.

## భూపాలపల్లి బైపాస్ రోడ్డుకు నిధులు
## ఫలించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కృషి

భూపాలపల్లి,ఆగస్ట్ 01(సందేశం టైమ్స్) : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పలు మార్లు కేంద్ర రోడ్లు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీ ని కలిసి కోరారు. భూపాలపల్లి పట్టణంలో ప్రధానంగా భారీ ట్రాఫిక్, బొగ్గు రవాణా, పవర్ ప్లాంట్ యాక్టివిటీల వల్ల ఎన్‌ఎచ్-353సి మీద తీవ్ర వాహన రద్దీ పెరగడంతో పట్టణమధ్యలో ప్రమాదాలు పెరిగిపోతు న్నాయని ఎంపీ కేంద్రమంత్రికి వివరించారు.గత మూడు సంవత్సరాల్లో 576 రోడ్డుప్రమాదాలు జరగడంతో దాదాపు 233 మంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు. ఈ పరిస్థితులను అధిగమించడానికి భూపాలపల్లి పట్టణాన్ని దాటి వెళ్లే ప్రత్యేక బైపాస్ రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని కేంద్ర మంత్రిని ఎంపీ కోరారు. రూ.250 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బైపాస్ రోడ్డులో, రూ.175 కోట్లు నిర్మాణ పనులకు, రూ.75 కోట్లు భూసేకరణకు వినియోగించాలని ఈ నిధులను 2025-2026 వార్షిక ప్రణాళికలో చేర్చాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు స్పందించిన కేంద్ర రోడ్లు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీ భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు నిర్మాణానికి ఈ వార్షిక ప్రణాళికలో నిధులు మంజూరు ఇస్తామని తెలియజేసారు. అందుకు సంబంధించిన డీపీఆర్ ను తయారు చేసి టెండర్ పనులు పూర్తి చేస్తామని వివరణాత్మక లేఖ ద్వారా కేంద్ర మంత్రి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణ ప్రజల ఎన్నో ఏళ్ళ సమస్య తీరనుందన్నారు. బైపాస్ రోడ్డు నిర్మాణంతో ట్రాఫిక్ సమస్య, ప్రజల భద్రతో పాటు ప్రయాణదూరంలో లాభం కలుగుతుందని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య ఆశాభావం వ్యక్తం చేశారు.

# వాయిల సింగారం గ్రామంలో
# కొత్త రేషన్ కార్డులు పంపిణీ



సందేశం టైమ్స్ అనంతగిరి: సూర్యాపేట జిల్లా, అనంతగిరి మండలం ,వాయిల సింగారం గ్రామం నందు ఈరోజు కొత్త రేషన్ కార్డులు వాయిల సింగవరం గ్రామ పంచాయతీ కార్యదర్శి కె సౌమ్య, రేషన్ డీలర్లు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది, వాయిల సింగవరం లో గల రెండు రేషన్ షాప్ ల నందు గల ,రేషన్ షాప్ నెంబర్ 20 : కొత్త రేషన్ కార్డులు 87 ,డీలర్ శ్రీనివాస్,రేషన్ షాప్ నెంబర్ 23 : కొత్త రేషన్ కార్డులు 140 , డీలర్ గణేష్ , వీరి ఆధ్వర్యంలో సింగారం గ్రామ ప్రజలకు, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి నూతన రేషన్ కార్డులను పంచి ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో అనంతగిరి మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, ఆర్యవైశ్యుల సంఘం జిల్లా అధ్యక్షులు,సింగారం గ్రామ మాజీ సర్పంచ్ వెంపటి వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి గద్దె రామారావు, మండల కోశాధికారి ఆకారపు నరేందర్ , సింగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంటు వేణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తారా కళాశాలలో
# డిగ్రీ స్థాయి దోస్త్ అడ్మిషన్లకు నేడే చివరి తేదీ




సందేశం టైమ్స్: సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి: సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో డిగ్రీ మొదటి సంవత్సరంలో దోస్తు ద్వారా అడ్మిషన్లు పొందడానికి ఆగస్టు రెండవ తేదీ చివరి తేదీ అని' అదేవిధంగా డిగ్రీ మొదటి సంవత్సరంలో దోస్తు ద్వారా అడ్మిషన్ పొందడానికి ఇదే చివరి అవకాశమని తారా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రమేష్ తెలిపినారు. తారా ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరంలో బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ ,బీకాం హెచ్ .ఆర్. మేనేజ్మెంట్ బీకాం (బి. ఎస్. ఎఫ్. ఐ. బి. బి. ఏ. రిటైలింగ్ బీ.ఎస్సీ లైఫ్ సైన్సెస్, బి.ఎస్సి ఫిజికల్ సైన్సెస్ బి. సి. ఏ., బీ.ఎస్సీ ఫార్మసీ, బి. ఏ తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలో 630 కి పైగా సీట్లు ఖాళీగా ఉన్నాయని, దోస్తు ద్వారా చివరి దశ అడ్మిషన్లలో తారా కళాశాలకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి అడ్మిషన్లు పొందవచ్చునని తెలిపినారు.తార కళాశాలలో పీహెచ్డీ వంటి ఉన్నత విద్యార్హతలతో పాటు, అత్యంత అనుభవం ఉన్నటువంటి అధ్యాపక బృందం చే బోధన జరుగుతుందని, దానితోపాటు విద్యార్థుల మానసిక, శారీరిక అభివృద్ధికి తోడ్పడే ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విభాగాలతో పాటు ప్రత్యేకంగా క్రీడా నైపుణ్యాలను పెంపొందించుటకు ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఉందని తెలిపినారు .కామర్స్ మరియు ఇతర విభాగాల విద్యార్థులకు ప్రత్యేకంగా కంప్యూటర్ ల్యాబ్ సదుపాయం ఉందని, ఎన్.ఎస్.ఎస్ ఎన్సిసి ల ద్వారా రాష్ట్ర, జాతీయ స్థాయి కార్యక్రమాలలో పాల్గొనుటకు విద్యార్థులకు అవకాశాలు ఉన్నాయని తెలిపినారు. కావున దోస్తు ద్వారా జరిగే ఈ చివరి దశ అడ్మిషన్లలో విద్యార్థులు తారా కళాశాలకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి కళాశాలలో అడ్మిషన్ పొందవచ్చని కోరినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్సు, అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా
# జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ,ఆరోగ్య శాఖ





సందేశం టైమ్స్ సూర్యాపేట : ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ,ఆరోగ్య శాఖ సంయుక్తంగా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూర్యాపేట ప్రసూతి విభాగం లో శుక్రవారం తల్లిపాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని దయానందరాణి మాట్లాడుతూ తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ బిడ్డ పుట్టిన గంటలో ఇచ్చే పాలను ముర్రుపాలని, ఈ పాలను బిడ్డకు మొదటి టీకా గా అభివర్ణిస్తారని, వీటి ద్వారా బిడ్డకు అధిక రోగ నిరోధక శక్తి అందజేయబడుతుందని తెలియజేశారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ శ్రవణ్ మాట్లాడుతూ ఒక తల్లికి మాతృత్వం అనేది బిడ్డకు పాలు ఇవ్వడంలోనే ఉన్నదని,ఇటువంటి తల్లిపాలను ఎటువంటి అపోహలకు తావు లేకుండా బిడ్డలకు తప్పకుండా అందించాలని అవి బిడ్డ ముందు భవిష్యత్తుకు ఎంతో ఆవశ్యకమని తెలియజేశారు.సీనియర్ పెడియాట్రిషియన్ శ్రీకాంత్ మాట్లాడుతూ మొదటి ఆరు నెలలు బిడ్డకు తల్లిపాలు మాత్రమే అందించాలని వాటిలో బిడ్డకు కావాల్సిన పోషక పదార్థాలు సమపాలనలో అందించబడు తాయని, డబ్బాపాలను వినియోగించడం తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సిడిపిఓలు, సూపర్వైజర్లు, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్లు, హాస్పిటల్స్ స్టాఫ్ నర్స్ లు మరియు అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ డివిజన్ ప్రెసిడెంట్ గా బి సుమిత్ర




సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 1ఆగస్టు: సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డివిజన్ కేంద్రాల్లో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ జాతీయ చైర్మన్ మహతాబ్ రాయ్,తెలంగాణ ఇండియా ఇంచార్జీ సర్వేందర్, తెలంగాణ స్టేట్ చైర్మన్ అబ్దుల్ ఆదేశానుసారంగా శుక్రవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ సంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ కృష్ణ, సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ జహీరాబాద్ డివిజన్ ఉమెన్స్ మహిళా విభాగం అధ్యక్షురాలు గా జహీరాబాద్ పట్టణానికి చెందిన బి సుమిత్ర ను నియమిస్తున్నట్లు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ జిల్లా ప్రెసిడెంట్ కృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రెసిడెంట్ బైండ్ల క్రిష్ణ మాట్లాడుతూ... జహీరాబాద్ డివిజన్ తో మండలాలు,ప్రతి గ్రామాల్లో లోని విద్య, వైద్యం, ఆరోగ్యం, న్యాయం, రెవెన్యూ , రైతు,మహిళ సమస్యలపైన స్పందించి వారి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని , విద్యార్థులకు ప్రజలకు న్యాయం చేయాలని తెలిపారు. నూతనంగా నియమకమైన నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ జహీరాబాద్ డివిజన్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ బి సుమిత్ర మాట్లాడుతూ... నాకు ఈ అవకాశం ఇచ్చిన జిల్లా ప్రెసిడెంట్, జిల్లా చైర్మన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. జహీరాబాద్ డివిజన్ పరిధిలోని మహిళ, ప్రజల,రైతుల, విద్యార్థుల, రెవెన్యూ, సమస్యల పైన పోరాడుతు నా వంతు కర్తవ్యంగా, బాధ్యతాయుతంగా,నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ యొక్క నియమాలను ఎల్లప్పుడూ నడుచుకుంటానని , నడుచుకొని సేవా దృక్పథంతో ముందుకు వెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ ప్రెసిడెంట్ లు, మండలాల చైర్మన్ లు, తదితరులు పాల్గొన్నారు.

# తార అధ్యాపకుడికి డాక్టరేట్



సందేశం టైమ్స్ : సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి : సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డి కి చెందిన జీవశాస్త్ర విభాగ అధిపతి రమేష్ కు మద్రాస్ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా లభించిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రమేష్ తెలిపినారు. తారా ప్రభుత్వ కళాశాలలో కళాశాల ఎగ్జామినేషన్ బ్రాంచ్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ గా పని చేస్తున్న మరియు జీవశాస్త్ర విభాగ అధిపతి అయిన రమేష్ కు మద్రాస్ లోని ప్రెసిడెంట్ కళాశాల, మద్రాస్ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా లభించడం చాలా సంతోషకరమని, అదే విధంగా డాక్టర్ రమేష్ కళాశాల ప్రిన్సిపల్ గా త్వరలో ప్రమోషన్ పొందాలని అధ్యాపకులు పేర్కొంటూ డాక్టర్ రమేష్ ను కళాశాల స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమములో కళాశాల వైస్ ప్రిన్సిపల్సు, ఐ. క్యూ. ఏ .సి .కోఆర్డినేటర్ డాక్టర్ మల్లిక స్టాప్ క్లబ్ సెక్రటరీ డాక్టర్. శ్రీనివాస్ ఇతర అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

# పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయం శంకుస్థాపన

**కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి**





సందేశం టైమ్స్ ప్రతినిధి : సూర్యాపేట జిల్లా ,మునగాల మండలం, ముకుందాపురం లో శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయం శంకుస్థాపన పూజా కార్యక్రమమునకు కోదాడ నియోజకవర్గం ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి , మాజీ ఎమ్మెల్యే చందర్రావు , కోదాడ బార్ కౌన్సిల్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ రెడ్డి , సూర్యాపేట గ్రంథాల శాఖ అధ్యక్షుడు రామారావు , శ్రీ నంద్యాల కోటిరెడ్డి, , దేవాలయం చైర్మన్ పందిరి శ్రీనివాస్ రెడ్డి రిటైర్డ్ , ముకుందాపురం ఎంప్లాయిస్ యూనియన్ మరియు గ్రామ పెద్దలు, మహిళలు పూజా కార్యక్రమానికి హాజరయ్యారు ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ద్వారా ముకుందాపురం పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయం నిర్మించడానికి 50 లక్షలు ఉత్తమ్ పద్మావతి సాంక్షన్ చేయించినారు. మహిళలు పెద్ద ఎత్తున రావడం వల్ల పద్మావతి సంతోషంతో 10 లక్షలు అదనంగా సాంక్షన్ చేయించినారు. భవిష్యత్తులో ముకుందాపురం గ్రామ ప్రజలకు ఏమైనా అవసరాలు ఉంటే వాటిని తీరుస్తానని హామీ ఇవ్వడం జరిగింది ,దీనికి గాను ముకుందాపురం ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

## చరిత్రతో నరేంద్ర మోదీ పోటీ

నరేంద్ర మోదీ సదా ఒక పరిపూర్ణ ప్రదర్శనకారుడు. ఆయనకు ఒక వేదిక, ఒక మైక్ ఇవ్వండి. ఆయన ఉపన్యాసానికి సభికులు మంత్రముగ్ధులైపోతారు. మోదీ మాటలకు తరచు కరతాళ ధ్వనులు మిన్నంటుతాయి. ఆయన సభలలో సాధారణంగా కనిపించే దృశ్యమిది. ఈ వారం లోక్‌సభలో ప్రధాని మోదీ 102 నిమిషాల పాటు ప్రసంగించారు. కాంగ్రెస్‌పై కఠోర విమర్శలు గుప్పించారు. తన పాలనా ఘనతను చాటుకోవడం, కాంగ్రెస్‌పై దాడిచేయడం ఆయన ఎంతగానో ఇష్టపడే, ఆనందించే విషయాలు. లోక్‌సభలో ఆయన ప్రసంగం కొంచెం ఎక్కువగానే సాగింది. అయితే పార్లమెంటులో మోదీ ప్రసంగించడం చాలా చాలా అరుదు గనుక ఆయన సుదీర్ఘ ప్రసంగం పట్ల ఎవరూ అసంతృప్తి చెందలేదు. ఆపరేషన్ సిందూర్ సందర్భంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరును తీవ్రంగా ఆక్షేపించిన వారిపై మోదీ నిర్దయగా తీవ్ర విమర్శలు చేశారు. విశేషమేమిటంటే ఆయన ప్రసంగంలో, సమస్త భారతీయులకు సుపరిచితమైన ఒక పేరు పదే పదే ప్రస్తావితమయింది. తన కంటే ముందు ప్రధానమంత్రిగా ఉన్న వారిలో ఒకరైన జవహర్ లాల్ నెహ్రూ గురించి మొత్తం 14 సార్లు పేర్కొన్నారు. ప్రతిసారీ దేశ పాలకుడుగా నెహ్రూ 'అపరాధాల'ను మోదీ ప్రస్తావించారు. మోదీ మనసులో నెహ్రూ పట్ల వ్యతిరేకత అంతగా ఎందుకు గూడుకట్టుకుపోయింది? ఆయన ఆలోచనలు నిరంతరం నెహ్రూ పట్ల ఒక తిరస్కారభావంతో ఎందుకు నిమగ్నమవుతున్నాయి? ఇందుకు కారణాలేమిటో చూద్దాం.నెహ్రూ 1964లో కీర్తిశేషుడు అయ్యారు. మోదీ నవ యవ్వనంలో ఉన్న కాలమది. నెహ్రూ తరువాత, మోదీతో సహా 13 మంది భారత ప్రధానమంత్రి పదవిని అధిష్ఠించారు. ఇందిరాగాంధీ హయాంలో మోదీ రాజకీయాలలోకి వచ్చారు. 1975లో విద్యార్థి క్రియాశీలిగా ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాటంలో పాల్గొనడం ద్వారా మోదీ రాజకీయ జీవితం ప్రారంభమయింది. ఏ ఒక్క ప్రధానమంత్రి వల్లనైనా మోదీ నష్టపోవడం జరిగి ఉంటే ఆ ప్రధాని ఇందిరే కావచ్చు. ఎందుకంటే మోదీతో సహా వందలాది రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కార్యకర్తలను ఆమె అరెస్ట్ చేయించారు. అయినా ప్రధాని మోదీ హేళనకు గురయ్యే గత ప్రధానమంత్రులలో ఇందిర చాలా అరుదుగా ప్రస్తావితమవుతారు. ఆయన ఎప్పుడూ అపహసించేది జవహర్ లాల్ నెహ్రూనే. తొలుత ఒక విషయాన్ని నొక్కి వక్కాణించవలసి ఉన్నది. నెహ్రూ నిస్సందేహంగా నికార్సయిన లౌకికవాది. దేశ ప్రధానమంత్రిగా జాతి జీవనంలో లౌకిక విలువలు వర్ధిల్లేందుకు ఆయన అంకిత భావంతో కృషి చేశారు. భారత్ ఎట్టి పరిస్థితులలోను ఒక 'హిందూ రాష్ట్ర' లేదా ఒక 'హిందూ పాకిస్థాన్'గా పరిణమించకూడదని నెహ్రూ మనఃపూర్వకంగా విశ్వసించారు, ఆకాంక్షించారు. ఈ కారణంగానే ఆయన తరచు హిందుత్వ శక్తులతో ఘర్షించేవారు. భారతీయ సమాజంలో వారి ప్రభావాన్ని తగ్గించేందుకు, సామాజికంగా బహిష్కరించేందుకు ఆయన ఎన్నో విధాలుగా కృషి చేశారు. మహాత్మా గాంధీని హిందూ మత దురభిమాని ఒకడు హతమార్చడం నెహ్రూను కలచివేసింది. హిందూ మతతత్వ శక్తులను సవాల్ చేయాలని నెహ్రూ దృఢంగా సంకల్పించుకున్నారు. బహుళ మత సమాజంగా భారత్ వర్ధిల్లాలని ఆయన ప్రగాఢంగా ఆశించారు. హిందూ మతతత్వం తన రాజకీయ దృక్పథానికి పూర్తిగా విరుద్ధం గనుక ఆయన తుదకంటా దానిపై రాజీలేని పోరాటం చేశారు. మరి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌కు నెహ్రూ ప్రధాన 'శత్రువు' కావడంలో ఆశ్చర్యమేమీ లేదు సంఘీయులు ఆయన్ని సైద్ధాంతికంగానూ, రాజకీయంగానూ తీవ్రంగా వ్యతిరేకించారు, విద్వేషించారు.ఆరెస్సెస్ సైద్ధాంతిక శిక్షణతో జీవితంలోకి ప్రవేశించిన వ్యక్తి నరేంద్ర మోదీ. సంఘ్‌ను, ఇతర హిందుత్వ సంస్థల ప్రభావాన్ని కట్టడి చేసేందుకు ప్రయత్నించిన నెహ్రూను ఆయన సదా ఒక దుష్ట స్వభావుడుగానే చూశారు. మోదీ రాజకీయ విశ్వాసాలను మౌలికంగా ప్రభావితం చేసిన వ్యక్తి, సంఘ్‌కు సుదీర్ఘకాలం సర్ సంఘ్ చాలక్‌గా ఉన్న, గురూజీగా సుప్రసిద్ధుడు అయిన ఎమ్‌ఎస్ గోల్వాల్కర్. 1940 నుంచి 1973 దాకా సంఘ్ అధినేతగా ఉన్న గోల్వాల్కర్ , నెహ్రూను తన ప్రధాన ప్రత్యర్థిగా పరిగణించారు. ప్రథమ ప్రధానమంత్రి పట్ల గోల్వాల్కర్‌కు అటువంటి అభిప్రాయం ఉన్నప్పుడు ఆయన ప్రచండ శిష్యుడైన మోదీ, నెహ్రూను వ్యతిరేకించడంలో ఎందుకు వెనుకబడి ఉంటారు?నెహ్రూ పట్ల మోదీ తీవ్ర వ్యతిరేకతకు రెండో కారణం కాంగ్రెస్ పార్టీ తీరుతెన్నులే. నెహ్రూ మరణానంతరం కాంగ్రెస్ పార్టీ ఆయన్ని ఒక దైవాంశ సంభూతుడుగా ఆరాధించింది. స్వతంత్ర భారతదేశానికి నెహ్రూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన నాయకుడు అన్న వాస్తవాన్ని అలక్ష్యం చేసింది. ప్రధానమంత్రిగా 17 ఏళ్ల పాలనలో నెహ్రూ సాఫల్య వైఫల్యాలపై నిష్పాక్షిక చర్చను ప్రోత్సహించలేదు. నెహ్రూ సామ్యవాద విధానాలపై విమర్శలను సహించలేదు. ఆయన అనుసరించిన కశ్మీర్, చైనా విధానాలు సరైనవేనని సమర్థించింది. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నెహ్రూ విధానాల ప్రభావాన్ని, చారిత్రక వారసత్వాన్ని రూపుమాపేందుకు అనేక విధాలుగా ప్రయత్నిస్తూ వస్తోంది. ఇది మూడో వివాదాస్పద విషయాన్ని ప్రస్తావించడాన్ని అనివార్యం చేస్తుంది. దేశ రాజకీయాలలో నెహ్రూ %-% గాంధీ కుటుంబ ఆధిపత్యమే ఆ అంశం. నెహ్రూ అనంతర కాంగ్రెస్ పార్టీ ప్రస్థానం వంశపారంపర్య రాజకీయాల ప్రాబల్యంతో ప్రధానంగా ప్రభావితమయింది. కాంగ్రెస్‌ను ఒక కుటుంబ జాగీరుగా మార్చి వేసింది ఇందిరాగాంధీయే అయినప్పటికీ 'వంశ పారంపర్య' రాజకీయాలకు ఆద్యుడుగా నెహ్రూను తప్పుపడుతున్నారు. ప్రధానమంత్రి పదవిలో ఆయన వారసుడుగా లాల్ బహదూర్ శాస్త్రి ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికయ్యారన్న వాస్తవాన్ని నెహ్రూను విమర్శిస్తున్నవారు విస్మరిస్తున్నారు. 'నెహ్రూ వారసుల చర్యలు ఆయన పేరు ప్రతిష్ఠలకు తీరని నష్టాన్ని కలిగించాయని' చరిత్రకారుడు రామచంద్ర గుహ అన్నారు.


## 20 మంది దాటితే రెండో టీచర్

### ప్రాథమిక పాఠశాలలకు టీచర్ల కేటాయింపులో సవరణ



అమరావతి, ఆగస్టు 01(సందేశం టైమ్స్): ప్రాథమిక పాఠశాలలకు టీచర్ల కేటాయింపుపై మే నెలలో జారీచేసిన జీవో 21కు కొన్ని సవరణలు చేస్తూ పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీచేసింది. ప్రాథమిక పాఠశాలల్లోని ఫౌండేషనల్ స్కూల్‌కు విద్యార్థులు, టీచర్ల నిష్పత్తిని మార్చింది. పాత జీవో ప్రకారం 1 నుంచి 30 మంది విద్యార్థులకు ఒక టీచర్‌ను కేటాయించగా, ఇప్పుడు 20 మంది విద్యార్థులకు ఒక టీచర్‌గా సవరణ చేసింది. 60 మంది విద్యార్థులకు రెండో టీచర్‌ను ఇస్తారని తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా అదనంగా 1901 మంది టీచర్లు అవసరమవుతారని తెలిపింది.

## ఎస్ఎస్‌సీ బోర్డు పునర్వ్యవస్థీకరణ



అమరావతి, ఆగస్టు 01(సందేశం టైమ్స్): బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు(ఎస్ఎస్‌సీ)ను పునర్వ్యవస్థీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంగళగిరిలోని విద్యా భవన్‌లో బోర్డు సన్నాహక సమావేశం జరిగింది. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి.విజయరామరాజు, సమగ్రశిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు, పరీక్షల విభాగం డైరెక్టర్ కె.వి.శ్రీనివాసులురెడ్డి, ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ ఎం.వి. కృష్ణారెడ్డి, ఓపెన్ స్కూల్ డైరెక్టర్ ఆర్.నరసింహారావు ఇందులో పాల్గొన్నారు. సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డును పాఠశాల ప్రమాణాల అథారిటీగా మార్చే ప్రతిపాదనపై ఇందులో చర్చించారు. అలాగే ఎన్‌సీఈఆర్‌టీ కింద మూల్యాంకనంపైనా చర్చ జరిగింది.

## ప్రో కబడ్డీకి వేదికగా విశాఖ



### పోర్టు రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో 28 మ్యాచ్‌లు

### %ఆగస్టు 29 నుంచి సెప్టెంబరు 11 వరకూ నిర్వహణ

విశాఖపట్నం, స్పోర్ట్స్, ఆగస్టు 01(సందేశం టైమ్స్): ప్రో కబడ్డీ లీగ్‌కు (పీకేఎల్) విశాఖ ఆతిథ్యమివ్వనున్నది. సీజన్-12 సిరీస్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను పీకేఎల్ యాజమాన్యం ప్రకటించారు. ఆగస్టు 29 నుంచి అక్టోబరు 23 వరకు జరగనున్న మెగా టోర్నీలో 108 మ్యాచ్‌లకు జైపూర్, చెన్నై, ఢిల్లీతోపాటు విశాఖలోని పోర్టు రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియాన్ని వేదికగా ఖరారు చేసింది. ఈ టోర్నీలో ఆగస్టు 29 నుంచి సెప్టెంబరు 11 వరకు జరగనున్న 28 మ్యాచ్‌లకు పోర్టు రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియం వేదికగా నిలవనున్నది. 14 రోజులపాటు జరగనున్న ఈ మ్యాచ్‌లలో హోమ్ టీమ్ తెలుగు టైటాన్స్‌తోపాటు బెంగాల్ వారియర్స్, బెంగళూరు బుల్స్, దబాంగ్ ఢిల్లీ, గుజరాత్ జెయింట్స్, హరియాణా స్టీలర్స్, జైపూర్ పింక్ పాంథర్స్, పాట్నా పైరేట్స్, పుణేరి పల్టన్, తమిళ్ తలైవాస్, యు ముంబా, యుపీ యోధా...మొత్తం 12 జట్లు తలపడనున్నాయి.2014లో ఇండియన్ ప్రొఫెషనల్ కబడ్డీ లీగ్ తొలి సీజన్ టోర్నీ విశాఖ నుంచే ప్రారంభం కావడం విశేషం. తెలుగు టైటాన్స్ హోమ్ టీమ్‌గా ఆగస్టు 16 నుంచి 19 వరకూ జరిగిన ఏడు మ్యాచ్‌లకు పోర్టు రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియం వేదికైంది. ఆ తర్వాత పీకేఎల్ సీజన్-3 టోర్నీకి సంబంధించి 2016లో జనవరి 30 నుంచి ఫిబ్రవరి 2 వరకుమారో ఏడు మ్యాచ్‌లు జరిగాయి. చివరిగా పీకేఎల్ సీజన్-6కు సంబంధించి 2018లో డిసెంబరు 7 నుంచి 13 వరకు జరిగిన 11 మ్యాచ్‌లకు పోర్టు రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియం వేదికగా నిలిచింది. ఆ తర్వాత జరిగిన సీజన్లకు తెలుగు టైటాన్స్ యాజమాన్యం హోమ్ గ్రౌండ్‌గా హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియాన్ని వేదిక చేసుకున్నది. దాదాపు ఏడేళ్ల తర్వాత ఈ ఏడాది ఆగస్టు 29 నుంచి జరగనున్న పీకేఎల్ సీజన్-12 టోర్నీకి విశాఖ ఆతిథ్యమివ్వనుంది.

## ద్వారకా బస్‌స్టేషన్‌లో కలెక్టర్ తనిఖీలు

### బస్సుల వేళలు, నిర్వహణ పరిశీలన

### ప్రయాణికులకు అందుతున్న సదుపాయాలపై ఆరా

### బస్సులను శుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచన



ద్వారకా బస్‌స్టేషన్, ఆగస్టు 01(సందేశం టైమ్స్): జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద ద్వారకా బస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్సుల వేళలకు సంబంధించిన సమాచార పట్టికను పరిశీలించారు. షెడ్యూల్ సమయంలో బస్సులు తిరుగుతున్నాయా లేదా అని ట్రాఫిక్ నియంత్రణ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికుల డిమాండ్‌కు తగ్గట్టు బస్సులు ఉన్నాయా లేదా అని రీజనల్ మేనేజర్‌ను అడిగారు. కాంప్లెక్సుకు వచ్చిన బస్సులను పరిశీలించి వాటి నిర్వాహణ తీరు గురించి అధికారులను అడిగారు. కాంప్లెక్స్‌లో పే అండ్ యూజ్ మరుగుదొడ్ల సముదాయాలను, వెలుపల ఉన్న పబ్లిక్ మురుగుదొడ్ల సముదాయాలను, వాటి నిర్వాహణ తీరును పరిశీలించారు. టిక్కెట్ కౌంటర్లు, కౌంటర్ల దగ్గర క్యూలో నిలుచున్న ప్రయాణికులకు ఫ్యాన్‌లు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. కాంప్లెక్సులో తాగునీటి సదుపాయాన్ని, ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను, వాటి పనితీరును పరిశీలించారు. బస్ కాంప్లెక్స్‌లోని స్టాల్సు పరిశీలించి అన్ని రకాల ఐటమ్స్ ఎంఆర్‌పీకి అమ్ముతున్నారా లేదా అని ఆరా తీశారు. కాంప్లెక్సు నిర్వాహణపై కలెక్టర్ సంతృప్తిని వ్యక్తంచేశారు. బస్సుల్లో కిటికీ కర్టెన్సును తరచూ మారుస్తూ పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. ఆర్టీసీ విశాఖ రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ కె.పద్మావతి, సెక్యూరిటీ ఆఫీసర్ ఐవీవీ దుర్గాప్రసాద్, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ నాయుడు, పలువురు అధికారులు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

## సైబర్ ముఠాల చేతిలో తెలుగు యువకులు



ఆగస్టు 01(సందేశం టైమ్స్): ఐటీ, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగాలంటూ ఆశపెట్టి థాయ్‌లాండ్ తీసుకువెళ్లి సైబర్ నేరాలు చేయించే ముఠా చేతిలో నగరంతోపాటు వివిధ జిల్లాలకు చెందిన తెలుగు యువకులు చిక్కుపోయారు. తమను ముఠా సభ్యులు చిత్రహింసలకు గురిచేస్తున్నందున కాపాడాలంటూ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ను ఉద్దేశించి సెల్ఫీ వీడియో విడుదల చేశారు. అందులో పేర్కొన్న వివరాలు ఇలా ఉన్నాయి.నగరంలోని గోపాలపట్నం ప్రాంతంతోపాటు విజయనగరం, కడప, తదితర ఇతర జిల్లాలకు చెందిన సుమారు 15 మంది యువకులు ఉద్యోగాల కోసం నెల కిందట థాయ్‌లాండ్ వెళ్లారు.డేటా ఎంట్రీ ఆపరేటర్, కంపెనీలో రిసెప్షన్, హోటల్‌లో ఉద్యోగాలు ఉన్నాయంటూ ఏజెంట్లు నమ్మించడంతో మొదట ముగ్గురు వెళ్లారు. వారికి డేటా ఎంట్రీ ఆపరేటర్, హోటల్‌లో, రిసెప్షన్ ఉద్యోగాలు ఇచ్చినట్టు ముఠా సభ్యులు నమ్మించారు. 15 రోజులు వరకూ వారిని బాగానే చూసుకోవడంతో వారి ద్వారా వారి స్నేహితులైన మరో 12 మంది పదిహేను రోజుల కిందట థాయ్‌లాండ్ వెళ్లారు. అక్కడకు 12 మంది చేరిన తర్వాత, ముందు వెళ్లిన ముగ్గురిని కలిపి వేరొకచోట ఉద్యోగం చేయాల్సి ఉంటుందని వారి పాస్‌పోర్టులు తీసుకుని వాహనాలు ఎక్కించారు. వారి కళ్లకు గంతలు కట్టి సుమారు 15 వాహనాలు మార్చి, ఒకటిన్నర రోజులు వాహనాల్లోనే వేర్వేరు ప్రాంతాలు తిప్పారు. చివరకు ఆనవాళ్లు కూడా తెలియని ఒకచోట గదిలో ఉంచారు. ఎక్కడకు తీసుకువచ్చారని ముఠా సభ్యులను ఇద్దరు యువకులు ప్రశ్నించగా చైనా జాతీయుల మాదిరిగా ఉన్న కొందరువచ్చి వారిని కొట్టడంతో అందరూ భయభ్రాంతులకు గురయ్యారు. అందరూ ఆడవారి గొంతుతో ఫోన్‌లో మాట్లాడి సైబర్‌స్కామ్ చేయాలని ఆదేశించారు. తమకు అంతగా ఇంగ్లీష్‌రాదని, చాటింగ్ కూడా సరిగా చేయలేమని ఒక యువకుడు చెప్పగా, అతడిని గదిలోకి తీసుకువెళ్లి ఇనుప హాకీ స్టిక్‌తో రక్తం వచ్చేలా కొట్టారు. దీంతో అందరూ భయపడి సైబర్‌స్కామ్ చేయడం ప్రారంభించారు. రోజుకు మొదట 16 గంటలు, తర్వాత 18 గంటలు, తర్వాత 20 గంటలు పనిచేయాలని చెప్పడంతో వారం గడిచేసరికి తాము చేయలేమని చేతులెత్తేయగా కొట్టడంతోపాటు దుస్తులు విప్పించి చిత్రహింసలకు గురిచేశారు. తాము ఇంకా వారి వేధింపులు తట్టుకోలేమని, ఫోన్ చేయడానికి కూడా అవకాశం లేకుండా ఒకరు కాపలా ఉంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తాము ఉంటున్న లొకేషన్‌ను పంపిస్తామని, ఆ ముఠా చేతుల్లోనుంచి తమను రక్షించి ఇండియా వచ్చేలా చేయాలని పవన్‌కల్యాణ్‌ను వేడుకున్నారు. ఇంతలో ఎవరో వస్తున్నట్టు చప్పుడు కావడంతో వీడియోను ఆపేశారు. అయితే వీడియోలో మాట్లాడిన వారి పూర్తి వివరాలు మాత్రం తెలియలేదు. దీనిపై ఇప్పటికే నగర పోలీసులు దృష్టిసారించి వారిని గుర్తించే ప్రయత్నాలు ప్రారంభించినట్టు తెలిసింది.


# 8మంది వేద పాఠశాల విద్యార్థులకు అస్వస్థత

**గొంతు నొప్పి, కడుపు నొప్పితో ఇబ్బందులు**
**అన్నవరం దేవస్థానం ఆస్పత్రిలో ప్రాథమిక వైద్యం**
**మెరుగైన వైద్యం కోసం తుని ఏరియా ఆస్పత్రికి తరలింపు**
**పరిస్థితిపై ఆరా తీసిన డీఎంహెచ్‌వో**



అన్నవరం/తునిరూరల్,ఆగస్టు 01(సందేశం టైమ్స్): అన్నవరం దేవస్థానం ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న స్మార్త ఆగమ పాఠశాల విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. 8మంది విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉండడంతో వీరిని దేవస్థానం ఆస్పత్రికి తరలించి చికిత్స అందించి అక్కడినుంచి మెరుగైన వైద్యంకోసం తుని ఏరియా ఆస్పత్రికి తరలించారు. 8మంది విద్యార్థు లను ఎమర్జెన్సీ వార్డుకు తరలించి ఏరి యా ఆస్పత్రి వైద్యులు వైద్యచికిత్స అంది స్తున్నారు. విషయం తెలుసుకున్న డీఎం హెచ్‌వో తుని ఏరియా ఆస్పత్రికి తరలివచ్చి మెరుగైన వైద్యసేవలకు సంబంధించి వైద్యులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ విద్యార్థులు రెండురోజులక్రితం అన్నవరం దేవస్థానం దిగువన కిర్లంపూడి సత్రం లో దత్త హెూమంలో పాల్గొని అక్కడ అన్న ప్రసాదం స్వీకరించినట్లు సమాచారం. ఆ అన్నప్రసాదమే వికటించి తీవ్రమైన గొంతు నొప్పి, కడుపు నొప్పితో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిసింది.

# రాజమండ్రి జైలుపై డ్రోన్.. టెన్త్ విద్యార్థిపై కేసు




రాజమహేంద్రవరం, ఆగస్టు 01(సందేశం టైమ్స్):తండ్రి తీసుకొచ్చిన డ్రోన్‌ను సరదాగా గాల్లోకి ఎగరేసిన పదో తరగతి విద్యార్థి చిక్కుల్లో పడ్డాడు. ఆ డ్రోన్ రాజమండ్రి సెంట్రల్ జైలు ఆవరణపై ఎగరడంతో.. ఆ బాలుడిపై ఎఫ్ఐఆర్ నమోదైంది. రాజమండ్రి సెంట్రల్ జైలు వెనుక భాగంలోని నివాస భవనాల మీదుగా రాత్రి సుమారు 8.30 గంటల సమయంలో సెంట్రల్ జైలు ఆవరణపైకి ఓ డ్రోన్ ఎగిరింది. వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి ఇక్కడే రిమాండ్ ఖైదీగా ఉన్నారు. సీఎం చంద్రబాబును గతంలో ఇక్కడ రిమాండ్‌లో పెట్టినప్పుడు కూడా డ్రోన్‌ను ప్రయోగించడం వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాహుల్ డ్రోన్ వ్యవహారంపై వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. రంగంలోకి దిగిన పోలీసులు విచారణలో విద్యార్థి డ్రోన్‌ను సరదాగా ఆపరేట్ చేశాడని గుర్తించారు.

# ఎలమంచిలిలో దాహం కేకలు



ఎలమంచిలి,ఆగస్టు 01(సందేశం టైమ్స్): మునిసిపాలిటీలో కొళాయిల ద్వారా తాగునీటి సరఫరాలు అస్తవ్యస్తంగా తయారైంది. యర్రవరం సంప్ వద్ద ఒక మోటారు పాడైపోవడం, దీనికి మరమ్మతులు చేసే సరికి వరహా నది నుంచి నీటిని సరఫరా చేసే ప్రధాన పైపులైన్ దెబ్బతిన్నది. దీంతో మూడు రోజుల నుంచి తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఇందుకు సంబంధించి వివరాలిలా వున్నాయి.ఎలమంచిలి మునిసిపాలిటీ ప్రజల తాగునీటి అవసరాల కోసం ఎస్.రాయవరం మండలం సోముదేవునిపల్లి వద్ద వరహా నదిలో ఏర్పాటు చేసిన బోరు బావుల నుంచి మోటార్ల ద్వారా నీటిని సరఫరా చేస్తుంటారు. ఇందుకోసం సుమారు 17 కిలోమీటర్ల మేర పైపులైన్ వుంది. దీని నిర్వహణను ఆర్‌డబ్ల్యూఎస్ చూస్తున్నది. పైపులైన్ ద్వారా వచ్చిన నీరు యర్రవరం వద్ద వున్న భారీ సంప్‌లోకి చేరుతుంది. ఇక్కడ నాలుగు మోటార్ల ద్వారా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో వున్న ట్యాంకులకు నీటిని పంపింగ్ చేస్తారు. ఆయా ట్యాంకుల నుంచి కొళాయిల ద్వారా ప్రజలకు తాగునీరు సరఫరా అవుతుంది. అయితే సంప్ వద్ద వున్న మోటార్లలో ఒకటి సోమవారం మొరాయించింది. మిగిలిన మూడు మోటార్ల ద్వారా ట్యాంకులకు నీటిని పంపింగ్‌చేశారు. అయితే ప్రధాన పైప్‌లైన్ ద్వారా పూర్తిస్థాయిలో నీరు రాకపోవడంతో అధికారులు తనిఖీలు చేపట్టారు. పోతిరెడ్డిపాలెం సమీపంలో కొంతమంది రైతులు ప్రధాన పైపులైన్ బూస్టర్ వాల్వును ఓపెన్ చేసి, పొలాలకు నీటిని మళ్లించుకుంటున్నట్టు గుర్తించారు. ఆయా రైతులను హెచ్చరించి, నీటి సరఫరాను చక్కదిద్దారు. అయినప్పటికీ యర్రవరం సంప్‌లోకి పూర్తిస్థాయిలో నీరు రావడం లేదు. దీంతో కొళాయిల ద్వారా నీటి సరఫరా 40 శాతానికి పడిపోయింది. మిలట్రీ కాలనీ, కొత్తపేట, గాంధీనగర్, రైల్వేస్టేషన్ రోడ్డు, క్లబ్‌రోడ్డు, ధర్మవరం, కాకివానివీధి తదితర ప్రాంతాల్లో తాగునీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. యర్రవరం సంప్ వద్ద పాడైన మోటారుకు మరమ్మతులు చేయించిన అధికారులు.. వరహా పైపులైన్ నుంచి పూర్తిస్థాయిలో ఎందుకు నీటి సరఫరా ఎందుకు జరగడం లేదో ఆరా తీయలేదు. బుధవారం నాటికి తాగునీటి సమస్య మరింత తీవ్రం కావడంతో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సమాచారం ఇచ్చారు. వారి నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో గురువారం మునిసిపల్ అధికారులు రంగంలోకి దిగి, పైపులైన్‌ను తనిఖీ చేసుకుంటూ వెళ్లారు. యర్రవరం సమీపంలోని పోలిమేరమ్మ తల్లి ఆలయం వద్ద ఒక ఇంటి నిర్మాణ పనుల కారణంగా తాగునీటి పైపులైను పగిలిపోయినట్టు గుర్తించారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఈ విషయం చెప్పగా.. కాంట్రాక్టర్‌ను పంపించారు. మునిసిపల్ కమిషనర్ ప్రసాదరాజు, ఏఈ గణపతి సుబ్బారావు పర్యవేక్షణలో పైపులైన్ పునరుద్ధరణ పనులు చేపట్టారు. అక్కడ నెలకొన్న పరిస్థితినిబట్టి శుక్రవారం కూడా పట్టణ ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీరు సరఫరా అయ్యే సూచనలు కనిపించడంలేదు.

# పెన్షన్లు తీసుకునే వాళ్ళందరూ సచివాలయం దగ్గరికి

మచిలీపట్నం అర్బన్ ఆగస్టు 01(సందేశం టైమ్స్): సామాజిక పెన్షన్లు తీసుకునే వాళ్ళందరూ సచివాలయం దగ్గరికి రావలసిందిగా సిబ్బంది చెప్పడంతో లబ్ధిదారులు ఒక్కొక్కళ్ళు మచిలీపట్నం 10 డివిజన్ సచివాలయం దగ్గర చేరుకున్నారు. పెన్షన్ కార్యక్రమంను ప్రతి నెల ఒకటో తేదీన సచివాలయ సిబ్బందితో ఇంటింటికి పంపిణీ చేయవలసిందిగా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అయితే 10వ డివిజన్లో సచివాలయం సిబ్బంది పనితీరు మాత్రం దీనికి విరుద్ధంగా ఉ ందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంటింటికి పెన్షన్ పంపిణీ చేయవలసిన సచివాలయ సిబ్బంది ఇటీవల బదిలీ కావటంతో



బదిలీపై వచ్చిన నూతన సచివాలయ సిబ్బంది కొంతమంది పెన్షన్ ను సచివాలయం వద్ద పంపిణీ చేపడతామని చెప్పగా పెన్షన్ కోసం సచివాలయం వద్దకు చేరుకోవడానికి వృద్ధులు వికలాంగులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వృద్ధులు, వికలాంగులను దృష్టిలో పెట్టుకొని 10వ డివిజన్లో లబ్ధిదారుల ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చెయ్యాలని కోరుతున్నారు.

# కేఎంసీ గ్రౌండ్‌ను కాపాడుకుందాం

కర్నూలు హాస్పిటల్,ఆగస్టు 01(సందేశం టైమ్స్): కర్నూలు మెడికల్ కాలేజీ గ్రౌండ్‌ను కాపాడుకుంటామని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా అధ్యక్షుడు సాయి ఉదయ్ అన్నారు. మధ్యాహ్నం కర్నూలు మెడికల్ కాలేజీ ఎదుట ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. సాయి ఉదయ్ మాట్లా డుతూ కర్నూలు మెడికల్ కాలేజీకి ఎంతో ఘన చరిత్ర ఉందని, మానసిక ఒత్తిడితో ఉన్న వైద్యులు, వైద్య విద్యార్థులకు మైదానం ఎంతో ఉ పయోగపడుతుందన్నారు. ఒకప్పుడు మెడికల్ కాలేజీ మైదానం 8 ఎకరాలు ఉ ండేదని, ప్రస్తుతం 5 ఎకరాలకు చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ లేని సమయంలో పూర్వ విద్యార్థులు మైదానంలో ఇంజనీర్లతో ఎలా కొలతలు వేస్తారని, తక్షణమే ప్రిన్సిపాల్ వైద్యుల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి జూనియర్ డాక్టర్ల అభిప్రాయాన్ని తీసుకోవాలని కోరారు. కార్యక్ర మంలో




ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అంజి, సహాయ కార్యదర్శి అబుబకార్, నగర కార్యదర్శి పృథ్వి యోగి, మహేష్ పాల్గొన్నారు.

# పించను పంపిణీ చేసిన పయ్యావుల

-పుల్లలచెరువు ఆగస్టు 01(సందేశం టైమ్స్) : కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వెంటనే ప్రతి ఒక్కరికి నాలుగు వేల రూపాయలు ప్రతి నెల ఒకటో తారీకున ఇస్తున్న సంగతి విధేయతమే, దానిలో భాగంగా ఆగస్టు 1వ తారీఖున శు క్రవారం రోజు ఎర్రగొండపాలెం టిడిపి కూటమి ఇన్చార్జి ఆదేశాలతో పుల్లలచెరువు మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాదు, శుక్రవారం ఉ దయం 7 గంటల సమయంలో పింఛను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ప్రతి నెల ఒకటో తారీకునే పింఛను పంపిణీ చేయడం జరుగుతుంది. రేపు రైతులకు అన్నదాత సుఖీభవ కింద వారి ఖాతాల్లో డబ్బులు ద్రా



చేయడం జరుగుతుంది. ఈ నెలలోనే మహిళలు అందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నది, చంద్రబాబు ప్రభుత్వం ప్రజల యోగక్షేమాలు, వారి అభివృద్ధికి పాటుపడుతూ, ఒకపక్క సంక్షేమం, మరో పక్క రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు చేస్తున్న కృషి వెలకట్టలేనిదని, మనందరం ఆయనకు అండగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

# మూడు నెలల గర్భిణి మృతి






పగిద్యాల/నందికొట్కూరు,ఆగస్టు 01(సందేశం టైమ్స్): పగిద్యాల మండలంలోని బీరవోలు గ్రామంలో వాణి(25) అనే మున్నెళ్ల గర్భిణి మృతి చెందింది. ఆమె తల్లిదండ్రులు, బంధువులు తెలిపిన వివరాలివీ.. గడివేముల మండలం గని గ్రామానికి చెందిన వాణికి పగిద్యాల మండలం బీరవోలు గ్రామానికి చెందిన లింగమ్మ, లింగన్న దంపతుల కుమారుడు లోకేష్‌తో ఏడేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. వాణి ప్రస్తుతం మున్నెళ్ల గర్భిణి. కర్నూలు ఓ ప్రైవేట్ సెంటర్‌లో స్కానింగ్ తీయించారు. మూడో సంతానం కూడా ఆడపిల్లేనని నిర్ధారించారు. దీంతో భర్త, అత్తింటివారు అబార్షన్ చేయించాలని నిర్ణయించుకున్నారు. గత నెల 28న నందికొట్కూరులో గీతారాణి అనే ఆర్ఎంపీ నిర్వహిస్తున్న క్లినిక్‌కు తీసుకెళ్లారు. గత నెల 29న అబార్షన్ చేయించారు. అదే రోజు రాత్రి ఇంటికి తీసుకెళ్లారు. తీవ్ర రక్తస్రావం కావడం, మాటలు సరిగా రాకపోవడంతో గత నెల 30వ తేదీన నందికొట్కూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకె ళ్లారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో వాణి పుట్టింటి కుటుంబ సభ్యులు, బంధువులు నందికొట్కూర్లోని క్లినిక్ వద్దకు వచ్చారు. అయితే ఆమె క్లినిక్‌కు తాళం వేసుకొని పరారైందని వారు చెప్పారు.గర్భిణి మృతి విషయంపై నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యంకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన గ్రామానికి వెళ్లి విచారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నందికొట్కూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వాణి తల్లి శివమ్మ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు సీఐ తెలిపారు.

# బీఈడీ మూల్యాంకనంలో నిబంధనలకు పాత



గుంటూరు రూరల్ ఆగస్టు 01(సందేశం టైమ్స్): : బీఈడీ, డిగ్రీ మూల్యాంకనాన్ని ఒకే అధ్యాపకుడితో చేయిస్తూ నాగార్జున యూనివర్సిటీ మరోసారి నిబంధనలకు పాతరేసింది. నిబంధనలకు విరుద్ధంగా చీఫ్‌ల నియామకంలో ఎఎన్‌యు బీఈడీ రెండో సెమిస్టర్ మూల్యాంకనం పక్కదారి పట్టింది. 2007 నుండి బాపట్లలోని ఒక డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న 022101008 వర్సిటీ కోడ్‌లో ఒక అధ్యాపకుడితో డిగ్రీ పరీక్ష పేపర్‌ను మూల్యాంకనం చేయిస్తున్నారు. 2016 నుంచి నరసరావుపేటలోని ఒక బీఈడీ కళాశాలలో పనిచేస్తున్నట్లు ఎఎన్‌యు అప్రూవల్ చేసి వారితో బిఈడి మూల్యాంకనం చేస్తున్నారు. 60 ఏళ్ళు దాటిన ఇతనినే నిబంధనలకు విరుద్ధంగా చీఫ్‌గా నియమిస్తున్నారనే విమర్శలున్నాయి. నిబంధనల ప్రకారం 60 ఏళ్ళ దాటిన వారిని చీఫ్‌గా నియమించకూడదు.

# వారికి పన్నీరు.. వీరికి కన్నీరు



♦ పెరిగిన ధరలు వ్యాపారులు, దళారులకే ♦ రైతులు, వినియోగదారులకు నష్టమే ♦ జిల్లాలో మార్కెట్ మాయాజాం ఇదీ

ఆగస్టు 01(సందేశం టైమ్స్):మార్కెట్‌లో కూరగాయలు, ఆకుకూరల ధరలు దడ పుట్టిస్తున్నాయి. కొనేందుకు వెళ్లేవారికి చుక్కలు చూపిస్తున్నాయి. ఈరోజు ఉన్నధర మరుసటి రోజు ఉండడంలేదు. ఫలితంగా సామాన్య, మధ్యతరగతి వర్గాలు బెంబేలెత్తి పోతున్నారు. రూ.500 నోటు పట్టుకెళ్లినా ఐదారు కిలోలు రాని పరిస్థితి.– కూరగాయల ధరలు బాగా పెరిగాయి సరే. వాటిని పండించే రైతులు లాభపడుతున్నారని అనుకుంటే పొరపాటే. మార్కెట్‌లో కొందరు వ్యాపారులు, దళారులు సిండికేట్‌గా కావడంతో.. వారు అడిగిన రేటుకే ఇవ్వాల్సిన పరిస్థితి. దీంతో రూ.వేలు పోసి.. ఆరుగాలం కష్టపడిన రైతులు నష్టపోతున్నారు.– రైతులు నష్టపోకుండా వినియోగదారులకే నేరుగా కూరగయాలు అమ్మేందుకు ప్రభుత్వాలు రైతుబజార్లను అందుబాటులోకి తెచ్చాయి. అయితే ఇక్కడా వ్యాపారులదే హవా. రైతుల పేరిట తిష్టవేసి మార్కెట్ నుంచి తక్కువ ధరకు తెచ్చి ఇక్కడ ఎక్కువకు అమ్మేస్తున్నారు.– మొత్తంగా రైతులు, వినియోగదారులు నష్టపోతున్నారు. మార్కెట్ మాయాజాలంలో కొట్టుకుని పోతున్నారు. మధ్యలో దళారులు, వ్యాపారులు మాత్రమే లాభపడుతున్నారు. కిలో సరుకు 50కి కొనుగులు చేస్తే.. వాటిని రూ.90–100కి విక్రయిస్తున్నారు. జిల్లా అంతటా ఇదే పరిస్థితి.

రాజాం రూరల్,ఆషాడంలో కూరగాయల ధరలు కాస్త అటూఇటుగా ఉన్నా శ్రావణం రాకతో పైకి ఎగబాకుతున్నాయి. ఇప్పటికే పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో అల్లాడుతున్న ప్రజలకు కూరగాయల ధరలు 'మూలిగేనక్కపై తాటిపండు' అన్న చందంగా మారాయి. ఈ పెరిగిన ధరల ప్రతిఫలం రైతులకు ఏమ్రాతం దక్కడం లేదు. వినియోగదారులకూ దక్కడం లేదు. దళారులు, వ్యాపారులకు మాత్రం పంట పండుతోంది.కిలో పర్చిమర్చి వంద పైనే..

నాలుగైదు రోజుల వరకూ కిలో టమాటా ధర రూ.30–40 మధ్య ఉండేది. మంగళవారం నాటికి కిలో రూ.60కి చేరింది. వారం క్రితం పచ్చిమిర్చి కిలో రూ.80లోపు ఉండగా.. ఇప్పుడు సెంచరీ దాటింది. పావు కిలో తీసుకుంటే రూ.40 ఇవ్వాల్సిందే. అల్లం కిలో రూ.300 కాగా వెల్లుల్లి మాత్రం కిలో రూ.200 వద్ద స్థిరంగా ఉంది. కిలో ఉల్లిధర చిన్నవి రూ.40 కాగా.. కాస్త పెద్దవి రూ.50 పలుకుతున్నాయి. గతవారం వీటి ధరలు రూ.30 నుంచి రూ.40 ఉండేది. బల్లచిక్కుడు కాయలు కిలో రూ.80 కాగా పొడవు చిక్కుళ్లు కిలో రూ.60 పలుకుతోంది. బీరకాయలు కిలో రూ.80 కాగా, బెండ, దొండ కాయలు కిలో రూ.60 నుంచి రూ.70కి చేరాయి. రెండు అరటికాయలు రూ.25 కాగా నాటు అంగాకరకాయలు కిలో రూ.180 పలుకుతోంది. హైబ్రిడ్ అంగాకరకాయలు ధర కిలో రూ.120కిచేరింది. కేబేజీ బుట్ట కిలో రూ.60 కాగా, వంకాయలు, బెండకాయలు కిలో రూ.60 ఆపై అమ్ముడవుతున్నాయి. చిన్న ఆనపనకాయ ధర రూ.30 కాగా పచ్చిమిర్చి, అల్లం ధరలు కూడా అల్లాడిస్తున్నాయి. బీన్స్ కిలో రూ.120, బీట్‌రూట్ రూ.60, క్యారెట్ రూ.60, బంగాళా దుంపలు రూ.40, కాకరకాయలు రూ.50కి చేరాయి. వారం, పదిరోజుల వ్యవధిలోనే ధరలు అమాంతంగా పెరిగాయి. కూరగాయలు కొనేందుకు కొంతమంది వెనుకంజ వేస్తుండగా.. కిలో కొనేందుకు వెళ్లినవారు అరకిలోతో సరిపెట్టుకుంటున్నారు. పండగల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో మున్ముందు ధరలు ఇంకా పెరగవచ్చని వ్యాపారులు చెబుతున్నారు. ఉల్లి, టమాటా దిగుమతి తగ్గిందని, ఇటీవల కురిసిన వర్షాలు, బంగాళాఖాతంలో అల్పపీడనంతో ధరలు భారీగా పెరిగాయని అంటున్నారు.అల్లాడిస్తున్న ఆకుకూరలు ఎన్నో పోషక విలువలుండే ఆకుకూరల ధరలు కూడా సామాన్యుడికి అందుబాటులో లేవు. గతంలో నాలుగు కట్టల తోటకూర, గోంగూర రూ.20కి లభ్యం కాగా.. నేడు వాటి ధర రూ.30కి చేరింది. బచ్చలకూర, పాలకూర ధరలదీ ఇదే పరిస్థితి. గతంలో రూ. కే దొరికే కొత్తిమీర కట్ట రూ.10 పలుకుతోంది. కరివేపాకు కట్ట సైతం రూ.10 పైనే.పదిరోజుల్లో భారీగా పెరిగాయి: ఆదిలక్ష్మి, గృహిణి, వస్త్రపురికాలనీ, రాజాంవారం, పదిరోజుల్లో కూరగాయలు, ఆకుకూరల ధరలు అమాంతంగా పెరిగాయి. తోపుడుబళ్లపై వీధుల్లోకి తెచ్చి అమ్మేవారి వద్ద గతంలో కాస్త తక్కువ ధరకే దొరికేవి. ప్రస్తుతం వారి వద్ద కొనాలన్నా భయపడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. రైతుబజార్‌లో బోర్డుపై కనిపిస్తున్న ధరలకు

## అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ



ఇచ్ఛాపురం,ఆగస్టు 01(సందేశం టైమ్స్): మునిసి పాలిటీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఐసీ డీఎస్ ఇన్‌చార్జి పీవో సుజాత తనిఖీ చేశారు. లలో 'పుచ్చుపోయి..పురుగు పట్టి' శీర్షికతో వచ్చిన కథనానికి ఐసీడీఎస్ అధికా రులు స్పందించారు. బెల్లుపడ అంగన్‌వాడీ కేంద్రంలో డీలర్ల ద్వారా సరఫరా అవుతున్న నిత్యావసర సరుకులను పరిశీలించారు. సరుకుల్లో ఎటువంటి నాణ్యత లోపించినా వెంటనే ఐసీడీఎస్ కార్యాల యంతో పాటు పౌర సరఫరాల స్టాక్ పాయింట్ అధికారులకు సమాచారం ఇవ్వాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆమె సూచించారు.

## మురుగునీటి కాలువతో అల్లాడుతున్నాం..



జమ్మలమడుగు, ఆగస్టు 01(సందేశం టైమ్స్): మేజర్ గ్రామ పంచా యతీ అయినమోరగుడి గ్రామం లో మురుగునీటి కాలువతో ఇబ్బం దులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. గ్రామంలో ఎక్కువ మంది చేనేత కార్మికులు నివాసం ఉన్నారు. జమ్మలమడుగు, మోరగుడి గ్రామాల మధ్య మూడు రోడ్ల కూడలి వద్ద నుంచి మోరగుడి శ్రీరాములపేట వరకు డ్రైనేజీ సమస్య ప్రజలకు శాపంగా మారిందని వాపో తున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని కొన్ని సంవత్సరాలుగా నాయకులకు, అధికారులను కోరుతున్నా ఎవరు పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. ఈ సమస్యకు సంబందించి స్థానిక సర్పంచ్ కొండయ్యను సమస్యను తెలుపగా గ్రామ పంచాయతీలో నిధులు లేవని, 15వ ఆర్థిక సంఘం నిధులతో ఆందోళనబాట పట్టినా ఇంతవరకు డబ్బులు మంజూరు కాలేదన్నారు. మోరగుడి గ్రామంలో డ్రైనేజీ సమస్య రంగునీళ్ల కాలువ వద్ద సమస్యలు ఉన్నాయన్నారు.

## బంగారు దుకాణాలపై అధికారుల దాడులు



నరసన్నపేట, ఆగస్టు 01(సందేశం టైమ్స్): నరసన్నపేట పట్టణంలోని పలు బంగారు దుకాణాలపై తూనికలు, కొలతలు శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ చిన్నమ్మి ఆధ్వర్యంలో ఆశాఖ అధికారులు దాడులు చేశారు. ఇటీవల లో ప్రచురితమైన నరసన్నపేటలో గోల్డ్‌మాల్ కథనంపై ఉన్నత అధికారులు స్పందించారు. వారి ఆదేశాల మేరకు తూనికల శాఖ అధికారులు బంగారు దుకాణాలపె దాడులు చేసి తూనిక యంత్రాలు, బిల్లులను పరిశీలించారు. వినియోగదారులకు ఇచ్చే బిల్లులపై బంగారు నాణ్యత తెలిపే వివరాలు లేకపోవడాన్ని గుర్తించారు. తూనిక యంత్రాలకు సీలింగ్ వేసుకోవాలన్నారు. రాళ్లతో కూడిన బంగారు ఆభరణాలను తూకం వేసే సమయంలో మోసాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కాగా, తూనికలు కొలతల శాఖ అధికారులు దాడులతో బంగారు వ్యాపారుల్లో అలజడి రేగింది. అధికారుల రాక సమాచారం తెలుసుకున్న కొందరు వ్యాపారులు తమ బండారం బయట పడకుండా ఉ ండేందుకు తూకం యంత్రాల్లో తేడాలను సరి చేశారు. మరికొందరు దుకాణాలను మూసివేశారు. ఇంకొందరు శ్రావణ మాసం ప్రత్యేకంగా తయారు చేసిన కాసులు బయటకు కనిపించకుండా ఆదరబదరాగా దుకాణాల నుంచివాటిని మాయం చేసినట్లు సమాచారం.

## బస్సులో సీటు కోసం ఇరువురి మధ్య గొడవ


ఒంగోలు క్రైం,ఆగస్టు 01(సందేశం టైమ్స్): ఆర్టీసీ బస్సులో సీటు విషయంలో ఇరువురు గొడవపడ్డారు. దీంతో ఆటోడ్రైవర్ తన బంధువులను పిలిపించుకుని టీచర్‌పై దాడి చేయించాడు. వివరాలలోకి వెళితే.. ఒంగోలు నగరం బిలాల్‌న గర్‌కు చెందిన ఆటోడ్రైవర్ కరిముల్లా అద్దంకిలో ఆర్టీసీ బస్సు ఎక్కాడు. అదే బస్సులో మద్దిపాడులో టీచర్‌గా పనిచేసే రమేష్‌బాబు ఎక్కాడు. అయితే ము గ్గురు కుర్చునే సీటులో కరిముల్లాతో పాటు మరో వ్యక్తి మాత్రమే కుర్చున్నారు. దీంతో రమేష్‌బాబు వెళ్ళి అక్కడ కూర్చునే ప్రయత్నం చేయగా కరిముల్లా అడ్డుకున్నాడు. కొంచం సర్దుకొండి అంటూ రమేష్‌బాబు అక్కడే కూర్చున్నాడు. దీంతో వారి మధ్య మద్దిపాడు నుంచి గొడవ ప్రారంభమైంది. కరిముల్లా మొచేతితో టీచర్ రమేష్ బాబును నెడుతూ ఉ ండగా అదే సమయంలో ఆ యన చేయి కాస్త విసరడంతో కరిముల్లా ముక్కుకు తగిలి రక్తం కారింది. దీంతో కరిముల్లా వెంటనే బిలాల్ నగర్‌లో ఉన్న బంధువులకు ఫోన్ చేశాడు. పోతురాజుకాలువ వద్దకు బస్సు వచ్చిన తరువాత కరిముల్లా బంధువులు సుమారు 20మంది బస్సు ఎక్కి రమేష్‌బాబుపై పిడిగుద్దులు గుద్దుతూ దాడి చేశారు. అనంతరం కరిముల్లాను 108 వాహనంలో రిమ్స్‌కు వెళ్ళి అక్కడ పోలీ స్ అవుట్‌పోస్టులో ఫిర్యాదు చేశారు. . తనపై ఓ ప్రయాణికుడు దాడి చేశాడని పేర్కొన్నారు. అలాగే టీచర్ రమేష్‌బాబు ఒంగోలు తాలుకా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తనపై కొంతమంది యువకులు దాడి చేశారని తెలిపారు. ఈమేరకు రెండు కేసులు నమోదు చేస్తున్నట్లు సీఐ విజయకృష్ణ తెలిపారు.

## తల్లిపాలే అమృతం



ఆగస్టు 01(సందేశం టైమ్స్): బిడ్డ భూమి మీద పడగానే బిడ్డకు తల్లి అందించే అమృతం ముర్రుపాలు. తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరం. అయితే నేటి ఆధునిక సమాజంలో నెలకొన్న అనేక అపోహాల వల్ల ఎంతోమంది బిడ్డలకు పాలివ్వకుండా వారి అనారోగ్యానికి కారణమవుతున్నారు. తల్లులు కూడా పలు వ్యాధులకు గురువుతున్నారు. అందుకే తల్లిపాల ఆవశ్యకతను చాటిచెప్పేందుకు ఏటా ఆగస్టు 1 నుంచి వారం రోజుల పాటు వారోత్సవాలు నిర్వహిస్తుంటారు.సాలూరు రూరల్/ జియ్యమ్మవలస, బిడ్డ భూమి మీద పడగానే బిడ్డకు తల్లి అందించే అమృతం ముర్రుపాలు. తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరం. అయితే నేటి ఆధునిక సమాజంలో నెలకొన్న అనేక అపోహాల వల్ల ఎంతోమంది బిడ్డలకు పాలివ్వకుండా వారి అనారోగ్యానికి కారణమవుతున్నారు. తల్లులు కూడా పలు వ్యాధులకు గురువుతున్నారు. అందుకే తల్లిపాల ఆవశ్యకతను చాటిచెప్పేందుకు ఏటా ఆగస్టు 1 నుంచి వారం రోజుల పాటు వారోత్సవాలు నిర్వహిస్తుంటారు. బిడ్డకు తొలి పోషణ, రక్షణ ఇచ్చేవి తల్లిపాలే. పుట్టిన తొలి గంటలోనే తల్లిపాలు ఇవ్వాలి. 'బిడ్డకు తల్లి కూర్చోని పాలు పెట్టాలి. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలి. దీనిలో కొలస్ట్రమ్ ఉంటుంది. దీని వల్ల బిడ్డకు వ్యాధినిరోధక శక్తి లభిస్తుంది. బిడ్డకు కూర్చోని పాలిచ్చి వెంటనే భుజంపై వేసుకొని వీపు నిమిరాలి. పాలిచ్చిన వెంటనే మంచంపై వేయకూడదు. ఆపరేషన్ చేసిన ముర్రు పాలు వస్తాయి. ప్రతి తల్లి బిడ్డకు తప్పకుండా పాలు ఇవ్వాలి.' అని సాలూరు నియోజకవర్గ వైద్యశాఖ ప్రోగ్రామింగ్ అధికారి డి.శివకుమార్ తెలిపారు.

## బ్యాంకుల వద్ద సీసీ కెమెరాలు



తిరుపతి(నేరవిభాగం),ఆగస్టు 01(సందేశం టైమ్స్): 'జిల్లాలోని అన్ని జాతీయ, ప్రైవేటు బ్యాంకుల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు, అలారాలు ఏర్పాటు చేసుకోవాలి. బ్యాంకుల వద్దనున్న సీసీ కెమెరాలను పోలీసు స్టేషన్లకు అనుసంధానం చేయాలి. దీనివల్ల రాత్రి సమయాల్లో స్టేషన్ల నుంచి ప్రత్యేక నిఘా ఉంచడానికి అవకాశం ఉంటుంది' అని ఎస్పీ హర్షవర్ధనరాజు పేర్కొన్నారు. సాయంత్రం తిరుపతిలోని ఎస్పీ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లాలోని బ్యాంకర్లు, డీఎస్పీలు, సీఐలతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. హిందూపురంలో బ్యాంకు దోపిడీ జరిగిన నేపథ్యంలో ముందస్తు చర్యలపై బ్యాంకర్లు, పోలీసు అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. బ్యాంకుల్లోని సీసీ కెమెరాల పనితీరు, రికార్డు అవుతున్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరాల్లో ఎన్ని నెలల పాటు బ్యాకప్ వుంటుందని అడిగారు. క్వాలిటీ కలిగిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రాత్రి సమయాల్లో సెక్యూరిటీ ఎంతమంది ఉంటారు? వారి విధులేంటనే వివరాలు తమకు ఇవ్వాలని బ్యాంకు అధికారులకు విజ్ఞప్తి చేశారు. కొన్ని ఏటీఎంల వద్దనున్న సాంకేతిక సమస్యలను పరిశీలించి పునరుద్ధరించాలన్నారు. ప్రతి రోజూ ఉదయం బ్యాంకు డ్యూటికి వచ్చినప్పుడు చెక్ లిస్టు ఏర్పాటు చేసుకోవాలని.. క్లోజ్ చేసి వెళ్లేముందు అన్నీ జాగ్రత్తగా పరిశీలించుకోవాలని సూచించారు.

# నేటి నుంచి రేషన్‌కార్డుల పంపిణీ




హైదరాబాద్ సిటీ:ఆగస్టు 01(సందేశం టైమ్స్): హైదరాబాద్ జిల్లాలో నూతన ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు) పంపిణీ చేసేందుకు ప్రభుత్వం షెడ్యూలు ఖరారు చేసింది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి (రవాణా శాఖ) పొన్నం ప్రభాకర్ గౌడ్ చేతుల మీదుగా శుక్రవారం నుంచి నగరంలోని మూడు చోట్ల పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశామని కలెక్టర్ హరిచందన దాసరి తెలిపారు. ఆగస్టు 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు కొత్త రేషన్‌కార్డులను అర్హులకు పంపిణీ చేస్తారని తెలిపారు. ముందుగా ఖైరతాబాద్, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గాలలో అందజేస్తామన్నారు. కొత్తకార్డులు 55,378 ఉండగా, లబ్ధిదారుల సంఖ్య 2,01,116. ఇప్పటికే ఉన్న పాత రేషన్‌కార్డుల్లో 1,37,947 మంది అర్హులను చేర్చడం ద్వారా 2,32,297 మందికి లబ్ధి చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు.

# పుష్పక్ బస్సుల్లో చార్జీల పెంపు..

హైదరాబాద్ సిటీ:ఆగస్టు 01(సందేశం టైమ్స్): పుష్పక్ బస్సుల్లో రాత్రిపూట రూ. 100, పగటి పూట రూ. 50 చార్జీలు పెంచి ప్రయాణికులను నిలువుదోపిడీ చేస్తోంది ఆర్టీసీ. నగరంలో పలు ప్రాంతాల నుంచి విమానాశ్రయానికి నడుపుతున్న పుష్పక్ బస్సుల్లో చార్జీలు పెంచడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 20 రోజుల క్రితం బస్ పాసుల ధరతో పాటు టి24 టికెట్ చార్జీలు పెంచిన ఆర్టీసీ.. ఎయిర్‌పోర్టు రూట్లలో నడిచే పుష్పక్ బస్సులో ఏకంగా రూ. 100 పెంచింది.%రాత్రి 10 నుంచి ఉదయం 6 గంటల వరకు పుష్పక్ బస్సుల్లో విమానాశ్రయానికి వెళ్లాలంటే ఒక్కో ప్రయాణికుడికి రూ. 450, ఉదయం 6 నుంచి రాత్రి 9.55 గంటల వరకు రూ.




350 చార్జీ వసూలు చేస్తున్నారు. ముందస్తు సమాచారం లేకుండా బస్‌చార్జీలను ఆర్టీసీ పెంచుతోందని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# అమ్మా.. నేను పంచాయతీ కార్యదర్శినంటూ
# పుస్తెలతాడుతో జంప్



ఆగస్టు 01(సందేశం టైమ్స్): పంచాయతీ కార్యదర్శినంటూ మాట కలిపిన ఓ కేటుగాడు పింఛన్ ఇస్తానని చెప్పి ఓ వృద్ధురాలి మెడలో నుంచి రెండున్నర తులాల బంగారం ఎత్తుకెళ్లిన ఘటన ధర్మపురిలో జరిగింది. బాధితురాలు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన అయ్యోరి పోచమ్మ అనే వృద్ధురాలు గోదావరి స్నానానికి ఆర్టీసీ బస్‌లో ధర్మపురికి వచ్చింది.%అయితే ధర్మపురిలో బస్ దిగాక పోచమ్మ గోదావరి వరకు ఆటో కావాలని అక్కడున్న ఆటోవాలాల్ని అడిగింది. రూ.50 కిరాయి అనడంతో ఎక్కువ అనుకొని నడిచి వెలదామని బయలుదేరింది. అయితే వృద్ధురాలి వెనకాలే ఫాలో అవుతున్న ఓ 40 ఏళ్ల వ్యక్తి వృద్ధురాలితో మాట కలిపాడు." అమ్మా.. నీ పేరు అయ్యోరి పోచమ్మ, నేరెళ్ల గ్రామం కదా..? నేను నేరెళ్ల పంచాయతీ కార్యదర్శిని ఉంటూ మాట కలిపాడు. ఈ నెల పింఛన్ తీసుకున్నావా..? అని అడిగాడు. వృద్ధాప్య పింఛన్ బ్యాంకులో జమ అవుతున్నప్పటికీ ఈ సారి చేతిద్వారా ఇస్తారేమోనని భావించిన వృద్ధురాలు ఇంకా పింఛన్ రాలేదని ఆ వ్యక్తికి చెప్పింది. ఇప్పటివరకు నేరెళ్లలో పింఛన్ పంచి వస్తున్నానని, నీ పింఛన్ కూడా ఇస్తానని చెప్పి వృద్ధురాలిని బస్టాండ్ సమీపంలోని ఆంగ్లోవేదిక్ స్కూల్ సందిలోకి తీసుకెళ్లాడు. పింఛన్ తీసుకోవాలంటే రెండుకాగితాలు జిరాక్స్ తీసుకురావాలని, ఫోన్ ద్వారా ఫోటో తీసుకొని పింఛన్ డబ్బులు ఇస్తానని నమ్మబలికాడు.

# విద్యార్థులకు వినికిడి పరికరాలను అందజేసిన
# డీఎంహెచ్‌వో అన్నప్రసన్నకుమారి



,ఆగస్టు 01(సందేశం టైమ్స్): వినికిడి లోపం గల పది మంది విద్యార్థులకు వినికిడి పరికరాలను డీఎంహెచ్‌వో డాక్టర్ అన్న ప్రసన్న కుమారి అందజేశారు చేశారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో ఆరోగ్య శాఖ గుర్తించిన వినికిడి లోపం గల పది మంది విద్యార్థులను జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని అలీమ్ కో ట్రస్ట్? నందు వినికిడి పరీక్షలు నిర్వహించారు. కాగా లీమ్ కో ట్రస్ట్? వినికిడి పరికరాలను పంపగా పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు.వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని డీఎంహెచ్‌వో అన్న ప్రసన్న కుమారి అన్నారు. ఆర్‌బీఎస్కే వైద్యాధికారులు, సిబ్బందితో గురువారం డీఎంహెచ్‌వో చాంబర్‌లో సమావేశం నిర్వహించారు. వైద్యులు మీ టూర్ షెడ్యూల్డ్?? ప్రకారం అంగన్ వాడీ, పాఠశాలలకు వెళ్లే తేదీలను నెల రోజుల ముందు వారికి తెలియచేయాలని సూచించారు. పాఠశాల సందర్శనంలో భాగంగా ఉదయం సీజనల్‌లో వచ్చే వ్యాధులు, నివారణ, జాగ్రత్తలు అవగాహన కల్పించి, సాయంత్రం వరకు ఉండి హాజరును నవోదు చేయాలన్నారు..పాఠశాలలోని వంటగదిని పరిశీలించి, వంటగదిలో పనిచేసే సిబ్బంది పరిశుభ్రత పాటించే విధంగా సూచనలు ఇవ్వాలన్నారు. వంటగది సమీపంలో మునగ చెట్టు, కరివేపాకు చెట్టును పెంచి వాటి ఆకులను వండే కూరలలో వేయాలని, దాని వల్ల పిల్లలలో విటమిన్-ఏ అందుతుందని వంట వండే వారికి తెలియచేయాలన్నారు. ఆర్‌బీఎస్కే ప్రోగ్రాం అధికారి డా. బీ కిరణ్ కుమార్, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించాలి..
# పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పాలకుర్తి ఆగస్టు 01(సందేశం టైమ్స్): టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించాలని పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష వైద్య సిబ్బందిని ఆదేశించారు. పాలకుర్తి మండలం బసంత్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వార్డులు, ల్యాబ్‌లను కలెక్టర్ పరిశీలించారు. నవంబర్ లోపు మండలం పరిధిలోని టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించి పూర్తిస్థాయిలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహణ చేయాలని కలెక్టర్ సూచించారు.%అంతేకాకుండా ఎన్సీడీ



సర్వే ద్వారా గుర్తించిన షుగర్, బీపీ వ్యాధిగ్రస్తులకు మందులు సరిగ్గా వాడుతున్నారో లేదో రెగ్యులర్గా ఫాలోఅప్ చేయాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని, ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు పూర్తిస్థాయిలో మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఆరోగ్య కేంద్రంలో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌ది కమీషన్ల పాలన



అలంపూర్ చౌరస్తా, ఆగస్టు 01(సందేశం టైమ్స్): )రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూ ర్తిగా కమీషన్ల పాలన సాగిసుంద ని ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు మంజూరులో నిరుపేదల వద్ద పెద్ద మొత్తంతో కాంగ్రెస్ నాయకులు డబ్బులు వసూలు చేస్తున్నారని అ లంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఆరోపించారు. దీంతో ఎమ్మెల్యే విజయుడు కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య రసాభాస సాగింది. మహిళ శక్తి సం ఘాల సంబురాల్లో భాగంగా ఉండవెల్లి మండలం అలంపూర్ చౌరస్తాలో ఒక ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి వాకిటి శ్రీహరితోపాటు ఎ మ్మెల్యే హాజరయ్యారు. %అయితే మొదటగా వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ దొడ్డప్ప మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో రేషన్‌కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. దీంతో ఎమ్మెల్యే విజయుడు ఒక్కసారిగా లేచి మైక్ తీసుకుని మాట్లాడుతూ ప్రొటోకాల్ పాటించకుండా ఇష్టానూనుసా రం కార్యక్రమం నిర్వహిచడం సరికాదని ప్రొటోకాల్ ప్రకారం మొదట ఎమ్మెల్యే, అనంతరం మం త్రి మట్లాడాల్సి ఉండగా మార్కెట్ యార్డు చైర్మన్‌కు ఎలా మైక్ ఇస్తారంటూ ఎమ్మెల్యే అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేసిన కాంగ్రెస్ నాయకుల మాటలకు ఎమ్మెల్యే గరంగరమయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రేషన్‌కార్డులకు ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని, ఇందిరమ్మ ఇంటి నిర్మాణా లు చేసుకుంటున్న నిరుపేదల వద్ద కాంగ్రెస్ నాయకులు కమీషన్లు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. డబ్బులు లేక అప్పులు చేసుకుని ఇండ్లు కట్టుకుంటుంటే బిల్లులు రావాలంటే కమీషన్లు ఇవ్వాలని పేద ప్రజల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.

# గురుకులం.. అస్తవ్యస్తం

అలంపూర్,ఆగస్టు 01(సందేశం టైమ్స్): రాష్ట్రంలోని గురుకులాలు సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. ప్రభుత్వ గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. నిర్వహణ, పర్యవేక్షణలోపం వల్లనే సమస్యలు తలెత్తుతున్నాయనడంలో సందేహం లేదు. సీఎం రేవంత్ సొంత జిల్లాలోనే ఆహారం కలుషితమైన సంఘటనలు వరుసగా చోటు చేసుకుంటున్నాయి. దీంతో రేవంత్‌రెడ్డి పాలనలో గురుకులాల్లో విద్యార్థులకు సీటు వచ్చినప్పటికీ వద్దని విద్యార్థుల తల్లిదండ్రులు క్యాన్సల్ చేసుకునే పరిస్థితులు దాపురించాయి. కేసీఆర్ పదేండ్ల కాలంలో కార్పొరేట్ స్థాయిలో అందిన విద్యపై నేడు నీలినీడలు



కమ్ముకున్నాయి.అలంపూర్ చౌరస్తాలోని బీసీ గురుకుల పాఠశాల సమస్యలకు కేరాఫ్‌గా మారింది. ప్రధానంగా తాగునీటి, టాయిలెట్లు సమస్య తీవ్రంగా వేధిస్తున్నది. దీంతో విద్యార్థులు ఒకటికి.. రెంటికి.. బయటకు వెళ్లాల్సిన దుస్థితి తలెత్తింది. ఈ విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో నెలల తరబడి గురుకులంలో సమస్యలు తిష్టవేశాయి. అరకొర వసతులతో వేసారిన విద్యార్థులు నిరసనగా తరగతులు వదిలి పాదయాత్రకు దిగారు.దాదాపు 7 కిలోమీటర్ల వరకు 60 మంది విద్యార్థులు కాలినడకన గద్వాల కలెక్టరేట్‌కు బయలుదేరారు. ఈ విషయం సామాజిక మాధ్యమాల్లో, మీడియాలో వైరల్ అయ్యింది.

# పింఛన్ కోసం బారులు



బిచ్కుంద, ఆగస్టు 01(సందేశం టైమ్స్):వృద్ధులు, దివ్యాంగులకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పింఛన్ కోసం బారులు తీరాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన అనంతరం పెన్షన్ కోసం కష్టాలు పడాల్సి వస్తున్నది. కేసీఆర్ హయాంలో ప్రతినెలా సమయానికి పింఛన్ వచ్చేదని, ప్రస్తుతం నెల చివరలో పింఛన్ ఇస్తున్నారని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రభుత్వం అందించే డబ్బుల కోసం పోస్టాఫీసుల ఎదుట గంటల తరబడి పడిగాపులు కాయాల్సి వస్తున్నది. బిచ్కుంద మండలంలో మొత్తం 4,606 మంది పింఛన్‌దారులు ఉండగా.. బిచ్కుంద మున్సిపల్ పరిధిలో 1,670 మంది ఉన్నారు. వీరందరూ బిచ్కుందలోని పోస్టాఫీసుకు వచ్చి పింఛన్ తీసుకోవాల్సి ఉంటుంది.పింఛన్ల పంపిణీ కోసం ప్రభుత్వం బయోమెట్రిక్ విధానాన్ని తొలగించి, ఫేస్ రికగ్నైజేషన్‌కు తీసుకువచ్చింది. ముఖం స్కాన్ కావడం లేదు. దీంతో రోజంతా పోస్టాఫీసు వద్దే పడిగాపులు కాయాల్సి వసున్నదని దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రెండు రోజులుగా పింఛన్ పంపిణీ చేస్తుండడంతో ఉదయం ఆరు గంటలకే వచ్చి, గంటల తరబడి వేచి చూసి, తీరా ఫేస్ రికగ్నైజేషన్ కాకపోవడంతో వెనుదిరగాల్సి వస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. బిచ్కుంద పోస్టాఫీసు వద్ద కొద్దిసేపు గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. అధికారులు స్పందించి, తగిన చర్య లు తీసుకోవాలని పింఛన్‌దారులు కోరుతున్నారు.




# క్రీడావార్తలు




## కష్టాల్లో భారత్ ఇంగ్లండ్‌తో ఐదో టెస్టు



ఓవల్: ఇంగ్లండ్‌తో ఐదో, చివరి టెస్ట్‌లో తొలి రోజు ఆటలో భారత్ కష్టాల్లో నిలిచింది. మొదటి రోజు ఆట ముగిసేసరికి ఆరు వికెట్ల నష్టానికి 204 పరుగులు చేసింది. సిరీస్ ఫలితాన్ని నిర్ణయించే ఈ టెస్టులో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత ఇన్నింగ్స్‌కు పలుమార్లు వర్షం అంతరాయం కలిగించింది. దీంతో గురువారం 64 ఓవర్ల పాటు మాత్రమే ఆట సాధ్యమయింది. 22ఓవర్ల తర్వాత తొలిసారి వర్షం కారణంగా మ్యాచ్ నిలువగా.. ఆ సమయానికి భారతజట్టు 2వికెట్ల నష్టానికి 72 పరుగులు చేసింది. ఆ తర్వాత లంచ్ బ్రేక్ ప్రకటించగా.. దాదాపు 2గంటల తర్వాత మళ్లీ మ్యాచ్ ప్రారంభమైంది. కానీ కెప్టెన్ గిల్(21) రనౌట్ కావడంతో భారత జట్టుకు పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. రెండోసారి మళ్లీ వర్షం కారణంగా మ్యాచ్ నిలవడంతో ఆ సమయానికి భారతజట్టు 29 ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి 85 పరుగులు చేసింది. తరువాత ఆట ప్రారంభమైనా సాయి సుదర్శన్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ వికెట్లు కోల్పోయింది. ఆట ముగిసేసరికి కరుణ్ నాయర్ (52), వాషింగ్టన్ సుందర్ (19) అజేయంగా నిలిచారు.

శుభ్‌మన్ గిల్ రికార్డు

గురువారం ఆటలో మరొకొత్త రికార్డును భారత్ కెప్టెన్ శుభమన్ గిల్ తన పేర లిఖించుకున్నాడు. ఒక టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత కెప్టెన్‌గా నిలిచాడు. సునీల్ గవాస్కర్ 1978లో 732 పరుగులతో చేసిన రికార్డును తిరగరాశాడు. ఈ సిరీస్‌లో గిల్ ఇప్పటి వరకూ 737 పరుగులు చేశాడు. జట్టు స్కోర్ 83 పరుగుల వద్ద ఈ రికార్డును శుభ్‌మన్ గిల్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక చివరి టెస్ట్‌కు బుమ్రా తప్పక బరిలోకి దిగుతాడని ఆశించిన అభిమానులకు నిరాశే మిగిలింది. ఈ టెస్ట్‌కు బుమ్రా దూరమైనట్లు జట్టు టాస్‌కు ముందు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తెలిపాడు. టెస్టుల్లో అరంగేట్రంపై ఆశలు పెట్టుకున్న అర్ష్‌దీప్ సింగ్‌కు మరోసారి నిరాశ తప్పలేదు. అతడి స్థానంలో ప్రసిద్ కృష్ణ తుది జట్టులో చోటు దక్కించుకున్నాడు. వికెట్ కీపర్ కోటాలో పంత్ స్థానంలో ధృవ్ జురెల్ చోటు దక్కించుకోగా.. ఆరుగురు బ్యాటర్లు, ఇద్దరు ఆల్‌రౌండర్లు, ముగ్గురు పేసర్లతో భారతజట్టు చివరి టెస్ట్ బరిలోకి దిగింది.

## ఆ టెస్టుల్లో కుల్దీప్‌ను ఆడించాల్సింది: గంగూలీ



లండన్: ఓవల్ టెస్ట్‌లో పేస్ వికెట్ కావడంతో.. కుల్దీ ప్‌ను పక్కనపెట్టడంలో తప్పులేదని భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ అభిప్రాయపడ్డాడు. కానీ, లార్డ్స్, మాంచెస్టర్ టెస్ట్‌ల్లో కుల్దీప్ మ్యాజిక్‌ను టీమిండియా మిస్ చేసుకొందని చెప్పాడు. 'బర్మింగ్‌హామ్, మాంచెస్టర్, లార్డ్స్ టెస్టుల్లో కుల్దీపను తీసుకుంటారనుకున్నా. నాణ్యమైన స్పిన్నర్ లేకుండా నాలుగో రోజు, ఐదో రోజు ఆలౌట్ చేయడం కష్టమ'ని అన్నాడు.

## గెలుపే లక్ష్యంగా టీమిండియా

ఓవల్: ఐదో, చివరి టెస్టుకు టీమిండియా సిద్ధమైంది. సిరీస్ సమం చేయాలంటే గెలవడం తప్ప మరో దారి లేని పరిస్థితుల్లో భారత జట్టు ఓవల్ సర్వశక్తులు వినియోగించేందుకు సిద్ధమైంది. బుధవారం జరిగిన మీడియా సమావేశంలో శుభ్‌మన్ గిల్ జట్టు కూర్పుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. పేసర్లకు అనుకూలించే పిచ్ సిద్ధం చేసిన ఇంగ్లండ్‌కు కౌంటర్‌గా తమ లైనప్ ఉంటుందని తెలిపాడు. ఓవల్ టెస్టుకోసం ఇంగ్లండ్ నాలుగు మార్పులు చేయగా.. కనీసం రెండు మూడు మార్పులతో భారత జట్టు ఆడనున్నట్లు సమాచారం. గాయం నుంచి కోలుకున్న లెఫ్ట్ ఆర్మ్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ అరంగేట్రం పక్కాగా కనిపిస్తోంది. బుమ్రా కూడా ఈ టెస్ట్‌కు అందుబాటులో ఉంటానని తెలపడంతో అతడిని ఆడిస్తారా? లేదా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. గిల్ మాత్రం వీరిద్దరినీ ఆడించనున్నట్లు తెలిపాడు. 'అర్ష్‌దీప్ సింగ్‌ను సిద్ధంగా ఉండాలని చెప్పాం. అతడు అరంగేట్రం చేయడం దాదాపు ఖాయమే. అయితే.. తుది జట్టులో ఎవరిని తీసుకోవాలి అనేది పిచ్‌ను చూశాకే నిర్ణయిస్తాం. ఇంగ్లండ్ ఎంపిక చేసిన పదకొండు మందిలో ప్రధాన స్పిన్నర్ లేదు. జో రూట్, జాకబ్ బెథెల్ పార్ట్ టైమ్ స్పిన్నర్లు మాత్రమే. జడేజా, సుందర్ రూపంలో మాకు నిఖార్సైన స్పిన్ ఆల్‌రౌండర్లు ఉన్నారు. వీళ్లిద్దరూ బ్యాటుతో, బంతితో రాణించ గలరు' అని గిల్ వెల్లడించాడు. బుమ్రాను ఆడిస్తారా? అనే ప్రశ్నకు మాత్రం భారత కెప్టెన్ స్పష్టత ఇవ్వలేదు. 'బుమ్రా మా ప్రధాన పేసర్. ఓవల్ వికెట్ మీద పచ్చిక ఎక్కువ ఉంది. చూస్తుంటే పేసర్లకు అనుకూలించేలా రూపొందించారని అనిపిస్తోంది. అందుకే.. గురువారం పిచ్‌ను పరీక్షించాకే తుది జట్టును ప్రకటిస్తాం' అని తెలిపాడు. పాదం గాయంతో ఐదో టెస్టుకు రిషబ్ పంత్ దూరమైనట్లు, అతడి స్థానంలో ధృవ్ జురెల్ తీసుకోనున్నట్లు తెలిపాడు. మాంచెస్టర్ టెస్టులో విఫలమైన శార్దూల్ ఠాకూర్, అన్షుల్ కంభోజ్‌లపై మాత్రం వేటు పడడం ఖాయంగా కనబడుతోంది.



స్టోక్స్, ఆర్చర్ దూరం..

మరోవైపు ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, పేసర్ జోఫ్రా ఆర్చర్ ఐదో టెస్ట్‌కు దూరమయ్యారు. స్టోక్స్ భుజం నొప్పి కారణంగా, ఆర్చర్ గాయాల బారిన పడి చివరి టెస్టుకు దూరమైనట్లు ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్‌బోర్డు (ఇసిబి) బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. సారథ్య బాధ్యతలు ఓలీ పోప్‌కు అప్పగించింది.

జట్లు (అంచనా)..

ఇండియా: శుభ్‌మన్(కెప్టెన్), జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, ధ్రువ్ జురెల్, జడేజా, సుందర్, బుమ్రా, ఆకాశ్ దీప్, సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్/ప్రసిధ్ కృష్ణ.

ఇంగ్లండ్: ఓలీ పోప్(కెప్టెన్), క్రాలే, డకెట్, రూట్, బ్రూక్, బేథెల్, స్మిత్(వికెట్ కీపర్), వోక్స్, అట్కిన్సన్, ఓవర్టన్, టంగ్.



## నేటి నుంచే జాతీయ జూ.మహిళల హాకీ

కాకినాడ : జాతీయ జూనియర్ మహిళల హాకీ చాంపియన్‌షిప శుక్రవారం ఇక్కడ ప్రారంభం కానుంది. 30 జట్లు తలపడుతున్న ఈ టోర్నమెంట్ ఆగస్టు 12 వరకు జరగనుంది. కొత్తగా ప్రవేశపెట్టిన డివిజన్ ఆధారిత విధానంలో చాంపియన్‌షిప నిర్వహిస్తున్నారు. ఎ,బి,సి డివిజన్లుగా జట్లు పోటీపడతాయి. ఈ చాం పియన్‌షిపలో ఆంధ్రప్రదేశ్ జట్టు డివిజన్ ఎ నుంచి, తెలంగాణ జట్టు డివిజన్ సి నుంచి తలపడుతున్నాయి.

## మెకింటోష్ హ్యాట్రిక్




సింగపూర్ : కెనడా సంచలన స్విమ్మర్ సమ్మర్ మెకింటోష్ ప్రపంచ అక్వాటిక్ చాంపియన్‌షిప్సులో అదరగొడుతోంది. ఈ పోటీల్లో ఆమె మూడో స్వర్ణం కొల్లగొట్టింది. గురువారం జరిగిన మహిళల 200 మీ. బటర్‌ఫ్లైలో 18 ఏళ్ల మెకింటోష్ అగ్రస్థానంలో నిలిచింది. కాగా..ప్రపంచ చాంపియన్‌షిప్సులో మెకింటోష్ ఇప్పటికే 400 మీ. ఫ్రీస్టయిల్, 200 మీ. వ్యక్తిగత మెడ్లేలో స్వర్ణాలు నెగ్గింది. ఈక్రమంలో ఐదు స్వర్ణాల మైకేల్ పెల్ప్స్ రికార్డుకు ఆమె గురి పెట్టింది.

## విశాఖలో ప్రో కబడ్డీ లీగ్




### వచ్చే 29నుంచి నాలుగు నగరాల్లో పోటీలు

**లీగ్ వివరాలు :**

- ఆగస్టు 29-అక్టోబరు 23
- తొలి అంచె-విశాఖపట్నం: ఆగస్టు 29-సెప్టెంబరు 11
- రెండో అంచె-జైపూర్ : సెప్టెంబరు 12-28
- మూడో అంచె-చెన్నై : సెప్టెంబరు 29-అక్టోబరు 12
- నాలుగో అంచె-న్యూఢిల్లీ : అక్టోబరు 13-23

ముంబై: ప్రొ కబడ్డీ సీజన్ 12వ అంచెకు విశాఖపట్నం ఆతిథ్యం ఇవ్వనుంది. 12 జట్లు పాల్గొనే ఈ లీగ్‌ను మొత్తం నాలుగు నగరాల్లో.. విశాఖతోపాటు జైపూర్, చెన్నై, ఢిల్లీలో నిర్వహించనున్నారు. 2018లో పోటీలు జరగ్గా.. మళ్లీ ఏడేళ్ల తర్వాత పీకేఎల్ సాగరతీరానికి తిరిగి రానుందని నిర్వాహకులు తెలిపా రు. కాగా మొత్తం 108 మ్యాచ్‌లకుగాను విశాఖలో 28 జరుగుతాయి.

# బిజినెస్



## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు




ఇంటర్నెట్ డెస్క్: భారత్‌లో 24 క్యారెట్ బంగారం ధర ప్రస్తుతం లక్ష మార్కుకుపైనే ఉంది. గుడ్ రిటర్న్డు వెబ్‌సైట్ ప్రకారం, భారత్‌లో నేటి బంగారం ధరలు నిన్నటితో పోలిస్తే స్వల్పంగా తగ్గాయి. ప్రస్తుతం దేశంలో (ఆగస్టు 1) 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ. 1,00,020గా ఉంది ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ. 9,1690గా, 10 గ్రాముల 18 క్యారెట్ బంగారం ధర రూ. 75,020గా ఉంది. ఇక కేజీ వెండి ధర కూడా నిన్నటితో పోలిస్తే రూ. 100 మేర రూ. 1,14,900కు చేరుకుంది. 10 గ్రాముల ప్లాటినం ధర నిన్నటితో పోలిస్తే రూ. 1,420 మేర తగ్గి రూ. 37,730కు చేరుకుంది.

## అనిల్ అంబానీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు..

### విచారణకు రావాలంటూ పిలుపు




ఇంటర్నెట్ డెస్క్: బ్యాంక్ లోన్ మోసాల కేసుకు సంబంధించి విచారణకు హాజరు కావాలంటూ రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేసింది. ఆగస్టు 5న విచారణకు హాజరు కావాలని పేర్కొంది. ఇటీవల ఈడీ అనిల్ అంబానీకి సంబంధించిన పలు కంపెనీల్లో సోదాలు నిర్వహించి డాక్యుమెంట్స్‌ను స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. నగదు అక్రమ రవాణ, లోన్ ఫ్రాడ్‌కు సంబంధించిన కేసులో ఈడీ జులై 24న ఈ సోదాలు నిర్వహించింది. ఢిల్లీ, ముంబైల్లో పలు చోట్ల మూడు రోజుల పాటు ఈ సోదాలు నిర్వహించారు. సుమారు 25 మందిని ప్రశ్నించారు. సీబీఐ అంతకుమునుపు రెండు ఎఫ్ఐఆర్ దాఖలు చేసిన నేపథ్యంలో ఈడీ ఈ సోదాలు నిర్వహించింది. అనిల్ అంబానీ గ్రూపు కంపెనీలకు యస్ బ్యాంకు 2017-18లో ఇచ్చిన రూ.3 వేల కోట్ల రుణాల దారి మళ్లింపుపై దర్యాప్తులో భాగంగా ఈ సోదాలు నిర్వహించినట్టు ఈడీ వర్గాలు అప్పట్లో తెలిపాయి. ఈ లోన్‌ల జారీలో బ్యాంకు అధికారులకు లంచాలు ఏమైనా ఇచ్చారా అనే కోణంలో కూడా ఈడీ దృష్టి సారించింది. ఆర్థిక అంశాలు క్షుణ్ణంగా తనిఖీ చేయకుండా కొన్ని కంపెనీలకు లోన్‌ల మంజూరు, సాక్షన్ ఫైల్స్‌లో కొన్ని ముఖ్య డాక్యుమెంట్స్ లేకపోవడం, డొల్ల కంపెనీలకు రుణాల మళ్లింపు, లోన్ ఎవర్ గ్రీనింగ్ తదితర విషయాలు ఈడీ దృష్టికి వచ్చినట్టు తెలుస్తోంది. అనిల్ అంబానీ గ్రూప్‌కు చెందిన రిలయన్స్ పవర్, రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఈ రెయిడ్స్‌పై అప్పట్లో స్పందిస్తూ వీటి ప్రభావం తమ కార్యకలాపాలపై లేదని స్పష్టం చేశాయి. ఆర్థిక పనితీరు, షేర్ హోల్డర్‌లు, ఉద్యోగులపై ఎటువంటి ప్రభావం పడలేదని చెప్పాయి. ఇక ఈ కేసుకు సంబంధించి తమ దృష్టికి వచ్చిన అంశాలను నేషనల్ హౌసింగ్ బ్యాంక్, సెబీ, నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీ వంటి సంస్థలు ఈడీతో పంచుకున్నాయి. రిలయన్స్ హోం ఫైనాన్స్ లిమిటెడ్‌లో పలు అవకతవకలపై నివేదికను సెబీ ఈడీకి సమర్పించింది. 2017-19 మధ్య కాలంలో కంపెనీ లోన్ పోర్ట్‌ఫోలియో రెట్టింపైన విషయం పేర్కొంది. ఇక ఎస్బీఐ కూడా రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు చెందిన అకౌంట్స్‌ను ఫ్రాడ్యులెంట్‌గా వర్గీకరించింది. అయితే, ఎస్బీఐ 2020లో కూడా ఆర్‌కామ్ ఖాతాలను ఫ్రాడ్యులెంట్‌గా వర్గీకరించింది. s

## ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 10% తగ్గిన బంగారం గిరాకీ



ముంబై: ఈ ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారత్‌లో గోల్డ్ డిమాండ్ వార్షిక ప్రాతిపదికన 10 శాతం తగ్గి 134.9 టన్నులకు పరిమితమైందని ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజీసీ) గురువారం విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. గత ఏడాది ఇదే కాలానికి పసిడి గిరాకీ 149.7 టన్నులుగా నమోదైంది. విక్రయాల విలువ పరంగా చూస్తే, ఈ జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో బంగారం డిమాండ్ 30 శాతం పెరిగి రూ. 1,21,800 కోట్లకు చేరింది. క్రితం సంవత్సరంలో ఇదే సమయానికి డిమాండ్ విలువ రూ. 93,850 కోట్లుగా నమోదైంది. సమీక్షా కాలంలో బంగారం ధర తొలిసారిగా రూ. లక్షకు చేరడంతో.. గిరాకీ పరిమాణం తగ్గినప్పటికీ, విలువలో వృద్ధి నమోదైందని డబ్ల్యూజీసీ రీజినల్ సీఈఓ-ఇండియా సచిన్ జైన్ అన్నారు. ఈ ఏడాది ప్రథమార్ధం(జనవరి-జూన్)లో బంగారం గిరాకీ దాదాపు 253 టన్నులుగా ఉండగా.. పూర్తి ఏడాదికి గిరాకీ 600-700 టన్నుల స్థాయిలో ఉండవచ్చని ఆయన అంచనా వేశారు. అధిక ధరల కారణంగా జూన్ క్వార్టర్‌లో స్వర్ణాభరణాల విక్రయాలు 17 శాతం తగ్గి 88.8 టన్నులకు పరిమితమయ్యాయి. 2024లో ఇదే కాలానికి 106.5 టన్నుల సేల్స్ జరిగాయి. గోల్డ్ జువెలరీ విక్రయాల విలువ మాత్రం 20 వృద్ధితో రూ. 80,150 కోట్లుగా నమోదైంది. ఈ ఏప్రిల్-జూన్‌లో బంగారంలో పెట్టుబడులు 7 శాతం పెరిగి 46.1 టన్నులకు చేరగా.. పెట్టుబడుల విలువ ఏకంగా 54 శాతం వృద్ధితో రూ. 41,650 కోట్లుగా నమోదైంది.

## రూ 16 లక్షల కోట్లు




న్యూఢిల్లీ : దేశంలోని అత్యంత విలువైన రియల్టీ కంపెనీల ఆస్తుల విలువ రూ. 16 లక్షల కోట్లకు చేరింది. గత ఏడాదిలో రూ. 1.4 లక్షల కోట్ల వృద్ధి నమోదైంది.. గురువారం విడుదలైన 'గ్రోహ్-హురున్ ఇండియా రియల్ ఎస్టేట్ 150' నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. గత ఏడాది కాలంలో రియల్ ఎస్టేట్ రంగ వృద్ధి రేటు 70 శాతం నుంచి 14 శాతానికి పడిపోయినా కంపెనీల ఆస్తుల విలువ మాత్రం ఎగబాకడం విశేషం. దేశీయ రియల్టీ రంగంలో డీఎల్ఎఫ్ హవా కొనసాగుతోంది. రూ. 2.07 లక్షల కోట్ల ఆస్తులతో డీఎల్ఎఫ్ అగ్రస్థానంలో నిలిచింది. గత ఏడాది కాలంలోనే ఈ కంపెనీ ఆస్తుల విలువ 2.6 శాతం పెరిగింది. లోధా డెవలపర్స్ (రూ. 1.38 లక్షల కోట్లు), తాజ్ గ్రూపు కంపెనీ ఇండియన్ హోటల్స్ (రూ. 1.08 లక్షల కోట్లు), ప్రెస్టీజ్ ఎస్టేట్స్ (రూ. 71,500 కోట్లు) వరుసగా రెండు, మూడు, నాలుగో స్థానాల్లో నిలిచాయి. హైదరాబాద్‌కు చెందిన అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ రూ. 37,400 కోట్ల ఆస్తులతో తొమ్మిదో స్థానంలో నిలిచింది.

## టారిఫ్‌లతో వృద్ధికి గండి




ముంబై: ట్రంప్ సుంకాల సెగతో భారత స్టాక్ మార్కెట్ గురువారం భారీగా నష్టపోయింది. ఆరంభ ట్రేడింగ్‌లో 787 పాయింట్లు క్షీణించి 81,000 దిగువకు జారిన సెన్సెక్స్.. మధ్యాహ్నం నుంచి మళ్లీ కాస్త తేరుకుంది. చివరికి సూచీ 296.28 పాయింట్ల నష్టంతో 81,185.58 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 86.70 పాయింట్లు కోల్పోయి 24,768.35 వద్ద ముగిసింది. టెక్స్‌టైల్స్, ఆటో, ఫార్మా, ఐటీ రంగ షేర్లు అధిక అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 23 నష్టపోగా.. టాటా స్టీల్ అత్యధికంగా 2.20 శాతం క్షీణించింది. సన్‌ఫార్మా, అదానీ పోర్ట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టీపీసీ షేర్లు ఒక శాతానికి పైగా పతనమయ్యాయి. ఆశాజనక త్రైమాసిక ఫలితాలు ప్రకటించిన హిందుస్థాన్ యూనిలీవర్ షేరు 3.48 శాతం ఎగబాకి సూచీ టాప్ గెయినర్‌గా నిలిచింది. కాగా, బీఎసఈలోని స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు 0.85 శాతం వరకు నష్టపోయాయి.

## సూచీలకు సుంకాల సెగ



ముంబై: ట్రంప్ సుంకాల సెగతో భారత స్టాక్ మార్కెట్ గురువారం భారీగా నష్టపోయింది. ఆరంభ ట్రేడింగ్‌లో 787 పాయింట్లు క్షీణించి 81,000 దిగువకు జారిన సెన్సెక్స్.. మధ్యాహ్నం నుంచి మళ్లీ కాస్త తేరుకుంది. చివరికి సూచీ 296.28 పాయింట్ల నష్టంతో 81,185.58 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 86.70 పాయింట్లు కోల్పోయి 24,768.35 వద్ద ముగిసింది. టెక్స్‌టైల్స్, ఆటో, ఫార్మా, ఐటీ రంగ షేర్లు అధిక అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 23 నష్టపోగా.. టాటా స్టీల్ అత్యధికంగా 2.20 శాతం క్షీణించింది. సన్‌ఫార్మా, అదానీ పోర్ట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టీపీసీ షేర్లు ఒక శాతానికి పైగా పతనమయ్యాయి. ఆశాజనక త్రైమాసిక ఫలితాలు ప్రకటించిన హిందుస్థాన్ యూనిలీవర్ షేరు 3.48 శాతం ఎగబాకి సూచీ టాప్ గెయినర్‌గా నిలిచింది. కాగా, బీఎసఈలోని స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు 0.85 శాతం వరకు నష్టపోయాయి.

## అరబిందో గూటికి అమెరికన్ కంపెనీ

### ఒప్పందం విలువ రూ 2185 కోట్లు

నగరానికి చెందిన ప్రముఖ ఔషధ కంపెనీ అరబిందో ఫార్మా మరో భారీ కొనుగోలు జరిపింది. అమెరికాకు చెందిన లానెట్ సెల్లర్ హోల్డ్‌కో నుంచి లానెట్ కంపెనీ ఎల్ఎల్‌సీని 25 కోట్ల డాలర్లకు (సుమారు రూ. 2,185 కోట్లు) చేజిక్కించుకుంది. అరబిందో ఫార్మా తన పూర్తి అనుబంధ విభాగమైన అరబిందో ఫార్మా యూఎసఏ ఇంక్ ద్వారా ఈ డీల్ కుదుర్చుకుంది. అమెరికాలో తయారీ సామర్థ్యంతోపాటు వ్యాపారాన్ని మరింత విస్తరించాలన్న లక్ష్యంలో భాగంగా ఈ కొనుగోలు జరిపినట్లు అరబిందో ఫార్మా వెల్లడించింది. అమెరికాలోని పెన్సిల్వేనియా రాష్ట్రంలో ట్రెవోస్ కేంద్రంగా ప్రారంభమైన లానెట్.. అత్యంత నాణ్యమైన, కాంప్లెక్స్ జనరిక్ ఔషధాల ఉత్పత్తిదారు.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006